

2వ పేజీలో...

## మిర్చి సీజన్ నాటికి మార్కెట్‌ను అందుబాటులోకి తేవాలి

**మార్కెట్ శాఖ రాష్ట్ర సంచాలకులు సురేంద్రమోహన్**


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 28, జూలై 2025 | 16 పేజీలు






# ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం

2 లో..

**కొత్తగూడెం, జూలై 27 - ప్రభాతవార్త:** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై పాల్వంచలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సమీక్షలో జిల్లాల్లో వర్షాభావం, వరద ముంపు, సీజనల్ వ్యాధులు, ఎరువుల సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, వనమహోత్సవ కార్యక్రమం, విద్యా రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు జిల్లాల ప్రస్తుత పరిస్థితులపై వివరాలు ఇచ్చారు.



ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భారీ వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ తో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.ఇందిరా సౌర జలవికాసం పథకం కింద ఈ రైతులకు సోలార్ పంపులు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ఉద్యానపంటల సాగుకు ఉచితంగా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల్లో రూ.12,600 కోట్లు ఖర్చు చేసే ఈ పథకం ద్వారా గిరిజన రైతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల

**రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.**

**రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిది...**

**ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..**

**ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

## సింగరేణిలో మితిమీరుతున్న యూనియన్ నాయకుల

# పెత్తనం

- పైసలిస్తే అంతా తామే చూస్తాం
- మెడికల్ బోర్డు సూత్రధారులు వాళ్లే
- అధికారుల పై పెత్తనం వీళ్లదే
- పసిగట్టాల్సిన విజిలెన్స్ విఫలం
- ఉన్నత అధికారుల సైతం నాయకులకే మద్దతు

**కొత్తగూడెం సింగరేణి, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ఉన్న సింగరేణి సంస్థకు ఎంతో ప్రతిష్ట ఉండేది, గత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే సింగరేణి సంస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారింది అనటంలో ఆశ్చర్యం ఏమీ లేదు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి అక్రమాల





2 లో..

## సిపిఐ జిల్లా కార్యదర్శిగా

# సాబీర్ పాషా

**- 3వ సారి ఏకగ్రీవ ఎన్నిక**

**కొత్తగూడెం, జూలై 27 – ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఎస్కె సాబీర్ పాషా ఎన్నికయ్యారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ (మియాజానీ నగర్) లో రెండవ రోజు ఆదివారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ 3వ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య సమక్షంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది.



5వ పేజీలో...



5వ పేజీలో...

## మూడు నెలల ఫర్నిచర్ తయారీపై ప్రత్యేక శిక్షణ

# ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం..

**(మొదటి పేజీ తరువాయి..)**

ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు 25 ఎకరాల స్థలంలో నిర్మించాలని, ఈ పాఠశాలలు ఇతర విద్యా సంస్థలకు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై వర్షాకాలంలో ప్రత్యేక దృష్టి అవసరమని, వైద్య పరీక్షలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పేదల సంక్షేమానికి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికే మహాలక్ష్మీ పథకం, 500 కే గ్యాస్ బండ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మీ పథకం కింద ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారన్నారు . భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. దీనికిగాను ప్రతి సోమవారం వారం నిధులు విడుదల చేస్తున్నామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా చేయడానికి గాను బ్యాంకు లింకేజీ ద్వారా లక్ష కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. చేపపిల్లల పంపిణిలో ఈ సంవత్సరం ప్రయోగాత్మకంగా మహిళా సంఘాల ద్వారా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు స్థాపించడం ద్వారా వారిని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పని చేయాలని అన్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రైతుల సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, యూరియా తక్కువ ఉన్నట్టు తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యాభివృద్ధికి మలుపుతిప్పే కార్యక్రమమని అభివర్ణించారు. ఆగస్టు రెండో వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ జాగ్రత్తలు పాటిస్తూ ప్రస్తుతం110 లీలీ చేప పిల్లలు పంపిణీ చేయడంతో పాటుగా, కౌంటింగ్ ప్రకారం అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువు గట్ల పైన చెరువు సామర్థ్యం, ఎన్ని చేప పిల్లలు పెంపకం చేపడుతున్నాం, వాటి యొక్క ఉత్పత్తి ఎక్కడ నుంచి మరియు వాటి ఖర్చు తదితర పూర్తి వివరాలు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లి మంజూరు తో పాటు ప్రతి ఒక్క ఇంటి ఆవరణంలో ఐదు మొక్కలను నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. .రాష్టంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గత పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు లేవన్న ఆయన, ఈ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయడంపై కట్టుబడి ఉందన్నారు. వరదలు, వర్షాలకు సంబంధించి అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. అధికారులు ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుంచుకొని పనిచేయాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణ చేపట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15 నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసుకుని పంపిణీ చేయు విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలో శ్రావణమాసం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరిగేటట్లు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రతివారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకోవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు. పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరితగతను పూర్తి చేయాలన్నారు. రహదారుల వెంట ఏర్పడిన గుంటలను పూడ్చాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని, అలా జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు.తీసుకోవాలన్నారు.ఆస్పత్రులు, వసతి గృహాలు పర్యవేక్షించడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ప్రతి నెల ఒక ప్రణాళిక ద్వారా ఆసుపత్రులు వసతి గృహాలు పరిశీలించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్, ఎస్పి రోహిత్ రాజు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి సీజన్ నాటికి మార్కెట్‌ను అందుబాటులోకి తేవాలి

**మార్కెట్ శాఖ రాష్ట్ర సంచాలకులు**

**సురేంద్రమోహన్**

**ఖమ్మం, ప్రభాతవార్త**

వచ్చే మిర్చి సీజన్ నాటికి 150 కోట్ల రూపాయలతో కొత్తగా నిర్మిస్తున్న నూతన మిర్చి మార్కెట్ ను రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు సురేంద్ర మోహన్ ఆదేశించారు. ఆదివారం ఆయన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లోని నూతనంగా నిర్మిస్తున్న మిర్చి మార్కెట్ షెడ్ల నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లగర్ల హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ మార్కెట్ కార్యదర్శి , ప్రవీణ్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అత్యాధునికమైన సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి విశాలమైన షెడ్లతోపాటు మార్కెట్కు వచ్చిన మిర్చి వర్షాలకు తడిసిపోకుండా ఉండేలా సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. నిర్మాణ పనులను సమీక్షించి పలు సూచనలు చేశారు . కార్యక్రమములో మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యులు షేక్ లతీఫ్ , డిఎంఒ ఖమ్మం, యం డి అలీం , మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తాడేపల్లి కిరణ్ , రెంటాల ప్రసాద్ , మార్కెట్ కమిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మితిమీరుతున్న యూనియన్ నాయకుల పెత్తనం

**(మొదటి పేజీ తరువాయి..)**

వెనుక ఉన్నది యూనియన్ నాయకులే అని కార్మికులు బహిరంగంగా చర్చించుకోవడం సిగ్గుచేటు. సింగరేణి సంస్థలో వివిధ శాఖలు ఉన్నప్పటికీ ప్రతి శాఖలో ఏదో ఒక రూపంలో అవినీతి ఆరోపణలు వినిపిస్తూ ఉన్నాయి. సంస్థలో పనిచేసే కార్మికులకు సమస్యలు ఎదురైతే వారి సమస్యల పరిష్కారం కోసం ఉన్న అధికారులను కలవాల్సి ఉండగా సంస్థ రూల్స్ కి విరుద్ధంగా ఏదో ఒక యూనియన్ నాయకుడిని ఆశ్రయించి తమ సమస్యల పరిష్కారానికి మార్గాన్ని వెతుక్కోవాల్సిన దుస్థితి ఉందని వాపోతున్నారు. కార్మికులు తమ సమస్య పరిష్కారానికి యూనియన్ నాయకులను సంప్రదిస్తే వింత వింత కోరికలతో కార్మికుల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నారు. కార్మికులకు సింగరేణి సంస్థ యాజమాన్యానికి వారధిలా ఉండి పనిచేయాల్సిన యూనియన్ నాయకులు విచ్చలవిడిగా అవినీతి పాల్పడుతూ కార్మికుల రక్త మాంసాలను భుజిస్తున్నారు. కార్మికులకు అది ఇది అని తేడా లేకుండా ఆరోగ్యం, ట్రాన్స్ఫర్ ,మెడికల్ బోర్డు, మొదలగు సమస్యలు పరిష్కారానికి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. కార్మికులకు ఆరోగ్య రీత్యా లేక కుటుంబ అవసరాల కోసం ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ట్రాన్స్ఫర్ ఆర్డర్ కోసం ప్రయత్నించే కార్మికుల వద్ద నుండి సుమారు రెండు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని తెలుస్తోంది. అదేవిధంగా మెడికల్ బోర్డు లో వారసులకు ఉద్యోగం రావాలన్న భారీ ఎత్తులో ముడుపులు సంరపించుకోవాల్సి వస్తుంది. మెడికల్ బోర్డు రూల్స్ ప్రకారం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కార్మికులకు కారుణ్య నియామకం ద్వారా కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. మెడికల్ అండ్ ఫిట్ అవ్వటానికి అన్ని అర్హతలు ఉన్న కార్మికులు అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డును ఆశ్రయించగా వారిని మెడికల్ అన్ఫిట్ చేయకుండా బోర్డులో ఉన్న కొంతమంది సిబ్బంది వేధిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు కార్మికులు తమ కుమారుల భవిష్యత్తు కోసం యూనియన్ నాయకులను ఆశ్రయిస్తే ఆరు లక్షల నుండి ఎనిమిది లక్షలు వసూలు చేస్తున్నారని కార్మిక కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఇది ఇలా ఉంటే కొంతమంది యూనియన్ నాయకుల పెత్తనం రోజు రోజుకి మితిమీరిపోతుంది. కొంతమంది యూనియన్ నాయకులు అధికారులను సైతం బెదిరిస్తూ వ్యయచగా తమ అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని కార్మికులు చర్చించుకుంటున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న అవినీతిపరులైన యూనియన్ నాయకులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ నాయకులపై చర్యలు చేపడితే తమ గుట్టు ఎక్కడ బహిర్గతం అవుతుందో అనే భయం తో అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారాణి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**– నిద్రా అవస్థలో సింగరేణి విజిలెన్స్ విభాగం...**

ఎంతో ఘన చరిత్ర కలిగిన సింగరేణి విజిలెన్స్ విభాగానికి చదల పట్టిందని కార్మికులు చర్చించుకోవడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో అనేక సమస్యలు ఎదురైనప్పుడు విజిలెన్స్ ఉన్నతాధికారుల చొరవతో ఎన్నో క్లిష్టమైన సమస్యలను అధిరోహించి సంస్థ ఆస్తులను కాపాడిన చరిత్ర ఉందని, కానీ ఇటీవల కాలంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే విజిలెన్స్ డిపార్ట్మెంట్ అనేది ఒకటి సింగరేణి సంస్థలో ఉన్నదా లేదా అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. సంస్థలో జరిగే అవినీతి ని పసిగట్టాల్సిన విజిలెన్స్ అధికారులు ఇకనైనా మొద్దు నిద్ర విడనాడి గట్టి నిగా ఏర్పాటు చేసుకొని అక్రమార్కుల భరితం పట్టాలని కార్మికులు కోరుకుంటున్నారు. కొంతమంది యూనియన్ నాయకుల ముసుగులో కార్మికుల రక్తమాంసాలను పిలుస్తున్నరు, అటువంటి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటే కార్మిక లోకం హర్షిస్తుందని ప్రజలు భావిస్తున్నారు. గతంలో జరిగిన కలప వ్యవహారం సంస్థ పరువును బజారున పడవేసింది. సింగరేణి కలప విషయంలో అక్రమాలకు పాల్పడింది ఒక ఉన్నత అధికారని తెలిసిన నేటికీ చర్యలు తీసుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అంతా తాము చెప్పినట్లే జరగాలి అంటున్న యూనియన్ నాయకులు ఎంతో ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ పరువు బజారున పడింది అంటే దానికి కారణం కొంతమంది అవినీతిపరులైన యూనియన్ నాయకుల స్వార్థమే అని అనడంలో అతిశయోక్తి లేదు. సింగరేణి సంస్థకు మరియు కార్మికులకు మధ్య వారధిలా పని చేయాల్సిన నాయకులు అవినీతి పాల్పడటం సిగ్గుచేటని కార్మికులు ఆరోపిస్తున్నారు. కార్మికులకు ఏ సమస్య వచ్చి నా దానికి ఒక రేటు కడుతూ కార్మికుల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. కొంతమంది యూనియన్ నాయకులు తమకున్న రాజకీయ పలుకుబడితో ఉన్నతాధికారులను సైతం బెదిరిస్తూ తమ కార్యక్రమాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.కొంతమంది యూనియన్ నాయకులైతే బరితెగించి గత ప్రభుత్వంలో ఆ నాయకులకు పనిచేశారు కదా ఇప్పుడు మా ప్రభుత్వం వచ్చింది మాకెందుకు పనిచేరంటూ ఉన్నత అధికారులపై చిందులు వేస్తున్నారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా యూనియన్ నాయకులను సంప్రదించే దృష్టికి దిగజారామని కార్మికులు బాధపడుతున్నారు. కనీసం ఇంట్లో ఉపయోగించుకునే ఫ్యాను కాలిపోతే కొత్త ఫ్యాన్ కోసం నాయకుల సిఫార్సు అడగటం కొసమెరుపు. కొంతమంది యూనియన్ నాయకులు అయితే ఒక అడుగు ముందుకు వేసి కార్మికుల ఆర్థిక ఇబ్బందులను ఆశ్రయ చేసుకుని అధిక మొత్తంలో వడ్డీలు వసూలు చేయడం జరుగుతుంది. ఆరోపణ వచ్చినప్పుడు కొన్ని సందర్భాల్లో కొంతమంది నాయకులను వేరే ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేసి చేతులు దులుపుకోవడం కాకుండా వారిపై కఠిన చర్యలు చేపడితే కార్మికుల శ్రమ దోపిడికి గురికాకుండా ఉంటుందని కార్మికులు వాపోతున్నారు. ఇదిలా ఉంటే కొంతమంది యూనియన్ నాయకులు ఏళ్ల తరబడి విధులకు దూరంగా ఉంటూ లక్షల రూపాయల జీతాలను పొందుతున్నారు. ఉదయం తమ పని వేళలు మొదలైనప్పుడు వేలిముద్ర వేసి యూనియన్ పనిమీద బయటకు వెళ్తున్నామని చెప్పి యదేచ్ఛగా తమ అక్రమ సంపాదన కోసం వేట కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల సైతం యూనియన్ నాయకుల రాజకీయ అండదండలకు లోబడి సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకం కాకుండా ఉండాలంటే అక్రమాలకు పాల్పడే యూనియన్ నాయకులపై కఠిన చర్యలు చేపట్టి కార్మికుల విశ్వాసాన్ని పొందాలని ప్రజలు కోరుకుంటున్నారు. సింగరేణి సంస్థలో జరిగే అవినీతి ఆరోపణపై రాష్ట్ర మంత్రులు మరియు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి కార్మికుల శ్రమను దోచుకునే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అభ్యర్థిస్తున్నారు.

# తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది

**కాంగ్రెస్ కు కారు కాల్చి వాత పెట్టే సమయం వచ్చింది..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి...**

**భూపాలపల్లి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని కేటీఆర్ అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని



కేటీఆర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మాట్లాడుతూ.. రూ.70 వేల కోట్లు రైతుబంధు వేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బీఆర్ ఎస్ కార్యాలయంలో బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి అధ్యక్షన ఏర్పాటు చేసిన సమావేశానికిహాజరైనారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...అదే కాంగ్రెస్ పాలనలో ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే రైతుబంధు పడుతుందని తెలిపారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి దున్నపోతును తెచ్చుకున్నారని అన్నారు. కరోనా సంక్షోభంలోనూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేసీఆర్ ఆపలేదని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఎరువుల కోసం యుద్ధం చేయాల్సి వస్తోందని తెలిపారు. .కాంగ్రెస్ పాలనలో యూరియా బస్తాల కోసం రైతులు క్యూలైన్‌లో నిలబడుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక ఆధార్ కార్డుపై ఒక యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. భర్త, కొడుకు ఆధార్ పేరు మీద రెండు యూరియా బస్తాలు ఎక్కువ తీసుకుందని ఓ మహిళ మీద నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని గుర్తుచేశారు. సంగెం మండలం నల్లబెల్లి ఊరిలో ఓ మహిళ తన ఆధార్ కార్డు, తన భర్త కొడుకుల ఆధార్ కార్డులు చూపించి 3 యూరియా బస్తాలు తీసుకున్నదని.. ఆ బస్తాలతో ఇంటికి వెళ్తుంటే పోలీసులు ఆపి, ఆ మహిళ మీద నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వంలో యూరియా బస్తాలు తీసుకుంటే, ఏదో మర్డర్ చేసినట్టు మహిళా రైతులు అని కూడా చూడకుండా నాన్ బెయిలబుల్ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ఏడాదికి బీసీల సంక్షేమానికి రూ.20వేల కోట్ల బడ్జెట్ పెడతానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం చేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం

లేదని కేటీఆర్ విమర్శించారు. కరోనా సమయంలో కూడా కేసీఆర్ సంక్షేమ పథకాలను మాత్రం ఆపలేదని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. మేం ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదని తెలిపారు. లంకె బిందెలు, గల్లా పెట్టెలు కాదు.. ప్రభుత్వాన్ని నడపడానికి దమ్ము ఉండాలని అన్నారు. చేతకాని



వాళ్లు నడిపితే పరిపాలన ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యాక మన కష్టాలన్నీ తొలగిపోతాయని ధీమా వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ నేతలకు బుద్ధిరాదు.. కేటీఆర్ ఆగ్రహం..**

త్వరలో జరగ బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ నాయకులకు కర్రు కాల్చి వాత పెట్టాలని, కాంగ్రెస్ పాలకులు డబ్బులు దండుకోవడానికే పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.కాంగ్రెస్ పాలకులు డబ్బులు దండుకోవడానికే పనిచేస్తుస్తున్నారని టెండర్లు పిలిచి ప్రజాధనం లూటీ చేశారని అన్నారు. అవినీతిపై అసెంబ్లీలో నిలదీస్తామని తెలిపారు.కమీషన్లు వచ్చే చోటనే కాంగ్రెస్ పాలకులు పనిచేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గృహలక్ష్మీ ౣ పథకం కింద మహిళలకు 3వేల ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. పథకం పేరు మార్చి లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరినప్పటికీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న 3వేల మందికి లబ్ధి చేకూరే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఆరు గ్యారంటీలని చెప్పి కాంగ్రెస్ నేతలు ప్రజలను బురిడీ కొట్టించారని కేటీఆర్ ఆరోపించారు. ఇంట్లో ఉన్న అత్తాకోడళ్లకు పింఛన్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని అన్నారు. అత్తకు రూ.4వేలు, కోడలికి రూ.2500 ఇస్తామని ఇచ్చింది లేదని చెప్పారు. ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని తెలిపారు. కల్యాణలక్ష్మీ ౣ కింద తులం బంగారం అని చెప్పి మభ్యపెట్టారని మండిపడ్డారు. రైతుబంధు రూ.15వేలు ఇస్తామని రెండు నెలలు ఎగ్గొట్టారని అన్నారు. ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇస్తోందని తెలిపారు. సమయం దొరికినప్పుడే కాంగ్రెస్ నేతలకు వాత పెట్టాలని అన్నారు. కాంగ్రెస్ నేతల బెదిరింపులకు ఎవరూ భయపడొద్దని స్పష్టం చేశారు. కర్రుకాల్చి వాత పెట్టకపోతే కాంగ్రెస్ నేతలకు బుద్ధిరాదని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో ఎరువుల కోసం క్యూలైన్‌లో నిలబడిన రోజులు ఉన్నాయా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రికి సమయానికి యూరియా ఇచ్చే సోయి లేదని విమర్శించారు. కోటిమందిని కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన తీర్పిస్తే దిగి వచ్చి పథకాలు అమలు చేస్తారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇంటికి వచ్చిన మన బీఆర్ఎస్ నాయకులను ఆదరించాలని కోరారు. కేసీఆరే వచ్చిండని కడుపులో పెట్టుకుని చూసుకోవాలన్నారు.సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి, నన్నపనేని నరేందర్, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, ఆయా మండలాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ప్రద ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు...

కారేపల్లి, జూలై 27 (ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా కామేపల్లి మండల పరిధిలోని ఖమ్మం ఇల్లందు ప్రధాన పై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం గిద్దెవారిగూడెం గ్రామానికి చెందిన గూగులోతు రాజశేఖర్, రఘునాధపాలెం మండలం బూడిదంపాడు గ్రామానికి చెందిన కేలోత్ మంగీలాలు కలిసి మోటార్ సైకిల్ పై ఖమ్మం వైపు వెళ్తున్నారు. ముచ్చర్ల కొత్త లింగాల స్టేజి మార్గమధ్యలో నర్సరీ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రాజశేఖర్ తలకు తీవ్ర గాయాలు కాగా మంగీలాల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న కామేపల్లి పోలీసులు క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించి వాహనాలను స్టేషన్కు తీసుకెళ్లారు.

## పేకాట స్థావరంపై దాడి

**- 12 మంది వ్యక్తులపై కేసు నమోదు**

**- ఆరు బైకులు, 9 సెల్ ఫోన్స్ స్వాధీనం**

**- 25 వేల 900 నగదు పట్టివేత**

కారేపల్లి జూలై 27 ప్రభాతవార్త :



సింగరేణి మండలం కోట మైసమ్మ ఆలయ పరిసర ప్రాంతంలో పేకాట స్థావరంపై పోలీసులు జరిపిన దాడిలో ఆరు మోటార్ బైకులు 9 సెల్ ఫోన్లు తోపాటు నగదు పట్టుకున్నారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి ఎస్సై బైరు గోపి ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ సమీపంలో గల కోట మైసమ్మ ఆలయ పరిసరాల్లో పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో ఇల్లందుకు చెందిన 12 మంది వ్యక్తులు పేకాడుతూ దొరికారు. వారి వద్ద నుండి 9 మోటార్ సైకిళ్ళు 9 సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 26 వేల 900 నగదు పట్టుకున్నారు. దీనికి సంబంధించి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.గోపి తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు హరి శంకర్ ఓంకార్ సైదులు తదితరులు ఉన్నారు.

## వీధి కుక్కల దాడిలో ఇరువురు చిన్నారులకు గాయాలు

పినపాక,ప్రభాతవార్త, జూలై 27:

వీది కుక్కల కాటుకు ఇరువురు పిల్లలకు తీవ్ర గాయాలు అయిన ఘటన మండల పరిధిలోని ఇ బయ్యారం, బోటుగూడెంలో ఆదివారం చోటుచేసుకుంది.వైద్యురాలు దుర్గ భవాని తెలిపిన వివరాల ప్రకారం కేశ్నవి అనే నాలుగు సంవత్సరాల బాలిక,మరో బాలుడు పై వీధి కుక్కలు దాడి చేయగా,వెంటనే గమనించిన తల్లిదండ్రులు పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారన్నారు. స్పందించిన వైద్యులు దుర్గ భవాని,సిబ్బంది ఇద్దరు పిల్లలకు యాంటీ రాబిస్ వ్యాక్సి న్,టిటి వేయడం జరిగిందన్నారు. మెరుగైన చికిత్స కోసం మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. గ్రామాలలో ఎక్కడబడితే అక్కడ విధుల వెంబడి కుక్కల బెడద నిత్యం కనబడుతుంది.పిల్లలు మహిళలు వృద్ధులు వీధులలో నడవాలంటే భయపడుతున్నారు. వీధి కుప్పల దాడుల నుంచి ప్రజలను కాపాడాలని స్థానికులు అధికారులను వేడుకుంటున్నారు. సెలవు దినాలలో చిన్నపిల్లలు రోడ్డుపై ఆడుకుంటూ ఉండటంతో వీధి కుక్కలు దాడి చేయడం పట్ల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఆగష్టు 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని ఏజెన్సీలో ఉన్న ప్రజలంతా వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ఆదివాసీ సేన నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ములకపాడు వద్ద కాటబోయిన శ్రీను అధ్యక్షతన ఆదివాసీ సేన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ... ఏజెన్సీలోని ఎల్టీఆర్ కేసుల విషయంలో ప్రభుత్వ అధికారులు త్వరిత గతిన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీ చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆదివాసీ సేన నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడుగా కుంజా ప్రసాద్‌తో పాటు 18 మంది కమిటీ సభ్యులను



ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కమిటి సభ్యుతో పాటు కొర్సా నరేష్, కారం నరేష్, వాగే రాజేశ్వరి, ఛత్తీస్‌ఘడ్ ఆదివాసీ నాయకులు, కొర్సా సాయి, కాక వినోద్, గుండి నాగేశ్వరరావు, సోయం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి మరింత కృషిచేస్తా..

## - కష్టపడిన వారిని పార్టీ గుర్తిస్తుంది

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా అడ్డగర్ల తాతాజీ

చర్ల,జులై27,( ప్రభాతవార్త ) :

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం అని సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ కృషిచేస్తుందని కమ్యునిస్టులతోనే అభివృద్ధి సాద్యం అని ఏజన్సీ ప్రాంత ఆదివాసీల సమస్యలను గుర్తిజచి పోరాడి సాదించిన ఘనత ఎర్రజెండాకే దక్కుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అడ్డగర్ల తాతాజీ అన్నారు. పార్టీ జిల్లా సమావేశాలు అశ్వారావుపేట లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి గా రెండవ సారి షాబీర్ పాషా భాద్యతలు



స్వీకరించారు. చర్ల మండలానికి చెందిన అడ్డగర్ల తాతాజీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైనాడు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్త తో మాట్లాడారు. సిపిఐ పార్టీలో 23 సంవత్స రాలుగా పనిచేస్తున్నానని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషికి తగ్గ ఫలితం దక్కిందని అన్నారు. మండల పార్టీ కార్యదర్శి గా రెండుసార్లు జిల్లా సమితి సభ్యుడిగా ఇప్పుడు జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక అవ్వడం జరిగిందన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా నిరంతర ప్రజల సమస్య పరిష్కారం కృషిచేస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజీ

## -బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్

చర్ల, ప్రభాతవర్త :

స్థానిక సంస్థల అధ్యర్వంలో చేపట్టిన పలు డ్రైనేజీ నిర్మాణాలు ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేక పోగా ప్రజలను అనారోగ్య పరిస్థితులను కలుగ చేస్తున్నాయని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నూప రమేష్ ధ్వజ మెత్తారు. డ్రైనేజీ నీరు ప్రవహించడానికి సరైన అవగాహన నిర్మాణం చేయడం ప్రజా ధనం వృధా చేయడమే అని ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. లింగపురం గ్రామ పంచాయితీ పరిధిలోని మసీదు ఎదురుగా గత వేసవి లో నిర్మించిన డ్రైనేజీ దోమల ఉత్పత్తి కేంద్రం గా ఉందన్నారు. రెండు వీధుల నుండి వచ్చిన నీరు నూతన డ్రైనేజీ నందు స్టాక్ అయ్యి స్విమ్మింగ్ పూల్ ను తలపిస్తుందని, వర్షపు నీరు, మురికి నీరు, డ్రైనేజీ లో నిల్వ ఉండటం మూలాన ఈగలు, దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశాలు ఉన్నాయని, తద్వారా ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలు,



అంటువ్యాధులు వస్తాయని పేర్కొన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు మేల్కొని డ్రైనేజీని సరి చేయాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా ఫహీం, జిల్లా కార్యవర్గ సభ్యులు గూనూరి రమణ, మండల ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి, ఇర్పా సుబ్బారావు, తరుణ్ రెడ్డి, చింతూరి విశ్వనాదం, బందా మధు, సం ద్రు గొండ వేంకటేశ్వర రావు, కోర్సా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేట కాలనీలో సిసి రోడ్డులు, సైడ్ డ్రైన్లు నిర్మించాలి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే.రమేష్ డిమాండ్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణం 20వ వార్డు రాజుపేట కాలనీలో సీసీ రోడ్డులు సైడ్ డ్రైను లు నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. సిపిఎం 20 వార్డు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై అధ్యయనం కార్యక్రమం నిర్వహించి కాలనీలోని పలు ప్రాంతాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ ... రాజుపేట కాలనీలో సిసి రోడ్లు నిర్మించాలని, సైడ్ డ్రైన్లు నిర్మించాలని గ్రామపంచాయతీకి దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు నిధులు కేటాయించకపోవడం సరైనది కాదని అన్నారు. డ్రైన్లు లేకపోవడంతో వర్షపు నీరు మురుగునీరు అంతా రోడ్లపై చేరి దుర్వాసన వస్తుందని అన్నారు. కాలనీలో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగిపోయి విష పురుగులు ఇండ్లలోకి చేరుతున్నాయని, వాటర్ ట్యాంకు మీటర్ వద్ద



తుప్పలు బాగా పెరిగి మోటర్ ఆన్ చేయలేని పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే వాటిని తొలగించేందుకు గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ నిధుల నుండి రాజపేట కాలనీలో సైడ్ డ్రైన్లు సిసి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కులగాని రమేష్, ఎం.వి.ఎస్.నారాయణ, కనక శ్రీ, శాఖ కార్యదర్శి గడ్డం నాగలక్ష్మి, సభ్యులు హైమావతి, చుక్కమ్మ, రమణయ్య, చోటిమా తదితరులు పాల్గొన్నారు.

# నాన్ టీచింగ్ స్టాఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ నాన్ టీచింగ్ స్టాఫ్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ప్రచార కార్యదర్శి వెంకటరమణ తెలిపారు. ఆదివారం ఐటిడిఏ ప్రాంగణంలోని పీఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్, కృష్ణార్జునరావ్ ఏవో, రాంబాబు హెచ్ డబ్ల్యు ఓ, సీనియర్ అసిస్టెంట్ రాంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. నూతన జిల్లా అధ్యక్షులుగా రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శిగా రమణమూర్తి, గౌరవ అధ్యక్షులుగా



నారాయణ, ఉపాధ్యక్షులుగా ఉదయ్ కుమార్, సహాయ కార్యదర్శిగా ప్రసాద్, కోశాధికారిగా రంగయ్య, ప్రచార కార్యదర్శిగా బి.వి.రమణ, మహిళా విభాగంనుండి మహిళా కార్యదర్శిగా రమణ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.




# పర్ణశాలను సందర్శించిన గిరిజన సహాకార సంస్థ చైర్మన్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలం పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పర్ణశాలలో ఉన్న దేవాలయం వద్దకు చేరుకోగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో చైర్మన్ తిరుపతిని దేవాలయంలోనికి తోడ్కొని వెళ్ళారు. అనంతరం ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని పండితులు ఆయనకు వివరించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, జీసీసీ అధికారులు తదితరులు ఉన్నారు.

# టీఆర్ఎస్ పార్టీ కో.కన్వీనర్ కుటుంబానికి పరామర్శ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




దుమ్ముగూడెం మండలం బీఆర్ఎస్ పార్టీ కో.కన్వీనర్ ఎండీ జానీపాషా సోదరుడు ఎం.డీ.ఖాసీం శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. మృతదేహాన్ని భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, పలువురు నాయకులు ఆదివారం సందర్శించి నివాళులు అర్పించారు. జానీపాషా కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ర్త్రాష మంత్రి వాకాటి శ్రీహరిని దుమ్ముగూడెం కాంగ్రెస్ నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడాశాఖల మంత్రి వాకిటి శ్రీహరిని దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం భద్రాచలానికి వచ్చిన మంత్రిని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సమక్షంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ కార్యక్రమంలో సోడి చంటిబాబు, గడ్డం బాలాజీ, లంకా శివకుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎస్కే సాబీర్ పాషా

**- 3వ సారి ఏకగ్రీవ ఎన్నిక**



**కొత్తగూడెం, జూలై 27 – ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఎస్కె సాబీర్ పాషా ఎన్నికయ్యారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ (మియాజానీ నగర్) లో రెండవ రోజు ఆదివారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ 3వ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య సమక్షంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ మహాసభలో సిపిఐ నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నుకున్నారు. 79 మంది కౌన్సిల్ సభ్యులు, 27 మంది కార్యవర్గ సభ్యులు మరో ముగ్గురు ఆహ్వానితులుగా 30 మందితో కార్యవర్గం మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి విద్యార్థి,కార్మిక ఉద్యమాల్లో తనదైన భూమిక పోషించిన పాషా మూడో సారి జిల్లా కార్యదర్శిగా ఎంపికకావడం పట్ల పలువురు హర్ష్యంవ్యక్తం చేస్తున్నారు.1995లో ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సం. పాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఏపీ రాష్ట్రకార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 లో కొత్తగూడెం పెట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 20092017 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా పని చేశారు.2017లో కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా పాల్వంచలో జరిగిన జిల్లా మహాసభల్లో తొలిసారి ఎంపికయ్యారు. రెండో సారు మణుగూరు మహాసభల్లో, అశ్వారావుపేటలో జరిగిన 3వ జిల్లా మహాసభలో మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంఏ సోషయాలజీ చదువుకున్న పాషా మొదటి నుండి వామపక్ష భావాజాలంతో ఉండే వారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు శాసన సభ్యునిగా విజయం సాధించడానికి కీలకపాత్ర పోషించారు. జిల్లాలో మంచి పట్టున్న నాయుకుడు కావడంతో మూడో సారి కూడా ఆయనకే పట్టం కట్టారు. ఇందులో భాగంగా పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి వామపక్ష భావజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

# సాబీర్‌పాషాకు శుభాకాంక్షలు తెలిపిన నయీంఖురేషి

**కొత్తగూడెం టౌన్, జూలై 27 – ప్రభాతవార్త:**

మూడవ సారి సిపిఐ జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన సాబీర్ పాషా కు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి. అశ్వారావుపేట లో మూడవ సిపిఐ జిల్లా మహాసభలో జరిగిన కార్యర్రక్రమంలో ఏకగ్రీవంగా మూడవ సారి సాబీర్ పాషా గారిని ఎన్నుకున్న సందర్భంగా రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూ ఘర్ అధ్యక్షులు డా. నయీమ్ ఖురేషి సోదరుడు, ప్రియమిత్రుడైన సాబీర్ పాషా కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహమ్మద్ షరీఫ్, ఎండీ



ఇక్బాల్, అబ్దుల్ వాహబ్, జమీల్, రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# బలే బడి పంతులు...

**- విద్యార్థులతో సమానంగా నేలపై కూర్చుని విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులు**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**





మండలంలోని కొందరు ఉపాధ్యాయులు బడిలో విద్యార్థులకు పాఠాలు నేర్పించకుండా సెల్ ఫోన్లు సొల్లు కబుర్లతో కాలం వెళ్లదీస్తుంటూ ఉపాధ్యాయ వృత్తికి తలవొంపులు తెస్తూ మండలంలోనే ఉపాధ్యాయులు కొందరు ఉద్యోగం వెలగబెడుతుంటె అందుకు భిన్నంగా ఇంకొందరు ఉపాధ్యాయులు మాత్రం ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చేలా బడిలో విద్యార్థులకు విద్యను బోధిస్తూన్న కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులతో సమానంగా నేలపైన కూర్చుని వారిలో వీరు ఒకరై విద్యను బోధిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న వంక నెంబర్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్, నరేష్‌ల పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

చంద్రుగొండ మండలం వెంకటయ తండా గ్రామపంచాయతీ వంక నెంబర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ప్రసాద్ మరియు నరేష్ లు ఇరువురు పాఠశాల సమయ పాలన పాటిస్తూ బడి పరిశుభ్రత ... బడిలో చదువు.. నేర్చుకుంటున్న విద్యార్థుల తో కలిసి ఉపాధ్యాయులమన్నా సంగతి మరిచి తమ కుర్చీలను ప్రక్కన బెట్టి పిల్లలతో నేలపై కూర్చొని వారి చుట్టూ వారిని కూర్చోబెట్టుకొని విద్యను బోధిస్తున్న తీరును చూస్తున్న గ్రామస్తులు మురిసిపోయి. ప్రభుత్వ పాఠశాలలో ఈ విధంగా పాఠాలు నేర్పిస్తున్నారా అంటూ పిల్లలని చదివిస్తే ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలా అనే స్థాయికి చేరిన విద్యార్థుల తల్లిదండ్రులు ఒకరి తో మరొకరు చర్చించుకొని ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించడంతో గతంలో కంటే ఈ సంవత్సరం ఆ పాఠశాల లో అడ్మిషన్ శాతం గణనీయంగా పెరిగిందని తెలుస్తుంది . ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ మాట్లాడుతూ.. పాఠశాలకు వస్తున్న పిల్లలందరూ మా సొంత పిల్లలకంటే ఎక్కువగా భావిస్తామన్నారు. మా పిల్లలతో కంటే కూడా ఎక్కువ సమయం వీరితోనే గడపాల్సి వస్తుంది ఉదయం 8:30 నుండి సాయంత్రం దాదాపు ఐదు గంటల వరకు మా తో ప్రతిరోజు ఉంటున్న పిల్లలతో సమానంగా వారి కూర్చున్న వద్దనే మేము కూడా కూర్చుని వారికి చదువు నేర్పించడంతో విద్యార్థులు మరింత గా ఉపాధ్యాయులకు దగ్గరఐ, సార్లు అంటే. .. కొడతారు అని భయము పోయి విద్యార్థులకు చదువు పై ఆసక్తి చూపుతుంది అని గ్రహించి ప్రతిరోజు వారి మధ్యలోనే అది మరి... నేలపై కూర్చొని విద్యను బోధిస్తున్నామన్నారు దీంతో గ్రామంలో విద్యార్థి తల్లిదండ్రులు కూడా గ్రహించి మాకు వారి సహకారం మరింత పెరిగి గతంలో కంటే ఈ సంవత్సరం పాఠశాలలో అడ్మిషన్ శాతం పెరిగింది అన్నారు.

**-ప్రభుత్వ పాఠశాలలో విద్యనే విద్యార్థులకు భవిష్యత్తు**

**( గ్రామస్తుడు వాయిస్ నాగేంద్రబాబు )**



ప్రభుత్వ పాఠశాలలో నే అనుభవజ్ఞుల ఉపాధ్యాయులతో ప్రభుత్వం విద్యార్థులకు విద్యను అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకే రానున్న రోజుల్లో ఉద్యోగ అవకాశాలకు మొదటి ప్రాధాన్యత ఉంటుంది అన్నారు . నాకు ఇద్దరు కుమారులు కాగా ఇద్దరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే ఒకరిని ఏకలవ్య మరొకరిని రామవరములో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్న అన్నారు ఇకపోతే మా పాఠశాలలో ఉన్న ఇద్దరు ఉపాధ్యాయులు ఆణిముత్యాలే ..... అని గర్వంగా చెప్పుచున్నాను ..... వారు ప్రతిరోజు పాఠశాల సమయపాలన పాటిస్తూ వారు ఉపాధ్యాయులు మనీ సంగతే మరిచి విద్యార్థులతో సమానంగా తరగతి గదిలో నేలపై కూర్చొని పిల్లల్లో కలిసిపోయి చదువు నేర్పించడంతో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పాఠశాలలో అడ్మిషన్ పెరిగింది అన్నారు ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మండలంలో అందరూ ఉపాధ్యాయులు ఇలానే విద్యార్థులతో కలిసిపోయి చదువు నేర్పిస్తుంటే ప్రభుత్వ పాఠశాలలో మరింత అడ్మిషన్ శాతం పెరిగే అవకాశం ఉందన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పర్యావరణ మిత్రకు ఎన్విరాన్మెంట్ ఐకాన్ అవార్డు...

**చుంచుపల్లి, జూలై 27 – ప్రభాతవార్త:**




పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్‌తో మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర చౌహాన్ ఇటీవల ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న షిఫ్ట్ అండ్ లిఫ్ట్ మీడియా వారు తెలంగాణలో పెద్ద పెద్ద వ్యాపార దిగ్గజాలకు ఇచ్చే తెలంగాణ గ్లోబల్ అవార్డును పార్క్ హోటల్ నందు ప్రధానం చేశారు అందులో భాగంగా ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ కు ప్రత్యేక అవార్డుగా ఎన్విరాన్మెంట్ ఐకాన్ అవార్డును ప్రముఖ సినీనటి ప్రణీత సుభాష్ చేతుల మీదుగా అందజేసి ఘనంగా సత్కరించారు. చిన్న వయసులో సమాజం పట్ల ఇంత అవగాహన కలిగి సమాజ శ్రేయస్సు కొరకు పర్యావరణ పరిరక్షణ కొరకు తపిస్తున్న చిన్నారిని తెలంగాణ గ్లోబల్ బిజినెస్ అవార్డు అందుకున్న వ్యాపార దిగ్గజాలు సినీనటి ప్రణీత ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారికి అవార్డు రావడం పట్ల పట్టణ ప్రముఖులు విద్యావేత్తలు వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# కష్టపడి పనిచేసే వారికి పార్టీలో అరుదైన గౌరవం

**- సీపీఐ జిల్లా కార్యదర్శిగా సాబీర్‌పాసా ఏకగ్రీవం**

**- అభినందనలు తెలిపిన మాజీ ఎంపీటీసీ బదావత్ వెంకన్న**

**చుంచుపల్లి, జూలై 27 – ప్రభాతవార్త:**



పార్టీ పటిష్టత కోసం వెన్నుదన్నుగా నిలుస్తూ నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం, నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటున్న సాబీర్‌పాషాకు అరుదైన గౌరవం దక్కిందని మాజీ ఎంపీటీసీ బదావత్ వెంకన్న అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శిగా మూడోసారి సాబీర్‌పాషా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీకోసం పనిచేసే వారికి ఎప్పుడు సముచిత స్థానం ఉంటుందని అన్నారు. పాషా నాయకత్వంలో జిల్లాలో పార్టీ అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా శ్రావణ మాస బోనాలు

**- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు**

**- పల్లకి మోసి, బోనమెత్తిన కొత్వాల**

**- వివిధ దేవాలయాల నుండి అమ్మవారికి చీర సారె**

పాల్వంచ టౌన్, జూలై 27 – ప్రభాతవార్త:



పాత పాల్వంచ గడియకట్ట లోని పేరొందిన మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రావణ మాసము మొదటి ఆదివారం బోనాలు ఘనంగా జరిపారు. ఆదివారం ఉదయం నుండే ఆలయ పూజారి పురాణం పవన్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలా దేవి దంపతులు పూజలు చేశారు.పాత పాల్వంచ దేవాలయాల నుండి అమ్మవారికి చీరె సారె మైసమ్మ తల్లి బోనాలు సందర్భంగా పాతపాల్వంచలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, షిర్డీ సాయి బాబా దేవాలయాల నుండి పూజారులు కందాల ఆనంద కుమారాచార్యులు, దినకరశాస్త్రి, సతీష్



కుమార్ ల ఆధ్వర్యంలో అమ్మ వారికి చీరె సారె సమర్పించారు.

**- పల్లకి మోసి బోనమెత్తిన కొత్వాల...**



శ్రావణమాసపుబోనాల సందర్భంగా పాత పాల్వంచ మహిళలతో కలిసి డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అమ్మవారి పల్లకి మోసారు. బోనమెత్తుకుని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ క్రాంతి మురారి, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్ కుమార్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్, గడదాసి వెంకటేష్, ముత్యాల కోటేశ్వరరావు, అగ్నిమండల భాస్కర్, బర్ల పాపారావు, గుగులోత్ మంగ్యానాయక్, పాశం నాసరయ్య, బొందిల శేషగిరి రావు, ఎనగందుల సాంబయ్య, కిలారి భవానీశంకర్, బట్టు లింగయ్య, నర్సిరెడ్డి, శంకర్ రెడ్డి, మణికంఠ, భాగం రాంబాయమ్మ, లక్ష్మణ్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, చిన్నపండు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాధరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివాసీలకు గొడుగులు పంపిణీ....

లక్ష్మీదేవిపల్లి, జూలై 27 – ప్రభాతవార్త:

కొత్తగూడెంలోని విద్యాధరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని గంగమ్మ కాలనీ, క్రాంతి నగర్ గ్రామాలలో నివసించే ఆదివాసి ప్రజలకు ఆదివారం లక్ష్మీదేవిపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాధరి ఫౌండేషన్ వారు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో వర్షంలో ఆదివాసులు తడవకుండా ఉండేందుకు రక్షణగా ఉండే గొడుగులను పంపిణీ చేసినట్లు వివరించారు. వర్షంలో తడవడం వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున, ఆదివాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గొడుగులను పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గొడుగులో అవసరం ఉన్నవారు సమాచారం ఇస్తే ఫౌండేషన్



ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా ధరి ఫౌండేషన్ సభ్యులు రవీందర్, రాజేష్ ఖన్నా, కృషి కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్ వద్దు... గ్రౌండ్ ముద్దు

**- ప్రభుత్వ కాలేజీ ఆవరణలో ఎగ్జిబిషన్‌కు అనుమతులు ఇవ్వవద్దు**

లక్ష్మీదేవిపల్లి, జూలై 27 – ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన యువకులం... మాకు దగ్గరలో ఉన్న రామచంద్ర కాలేజీ గ్రౌండ్‌లో సుమారు 200 మందికి పైగా ప్రతీ రోజు గిరిజన యువకులు, వృద్దులు, చిన్నారులు క్రికెట్, వాలీబాల్, వాకింగ్, రన్నింగ్ చేసుకునే గ్రౌండ్‌ని కాలేజీ యాజమాన్యం ఎగ్జిబిషన్‌కు కేటాయించిందని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని నిరసన తెలిపారు. దీనివల్ల మండలానికి చెందిన యువకులు, క్రీడాకారులు క్రీడలకు దూరమై చెడు వ్యసనాలకు బానిసలయ్యే అవకాశం ఉందని, వాకింగ్ చేసుకునే వృద్దులు, వాకర్స్, చిన్నారులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉందని, మండలంలో ఉన్న కాలేజీ గ్రౌండ్ అందరికీ సౌకర్యవంతంగా క్రీడలకు, వాకింగ్‌కు ఉపయోగపడుతుందని అన్నారు. పక్కన హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు కూడా ఆడుకునేందుకు అనువుగా ఉందని, ఈ ఎగ్జిబిషన్ పెట్టడం వల్ల అందరూ తీవ్రమైన ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అందువల్ల తమయవంతు దయుంచి ఈ ఎగ్జిబిషన్ అనుమతులు రద్దు చేయాలని యువకులు జిల్లా కలెక్టర్‌ను కోరుతూ లేఖ రాశారు.

# నాయకులు ముదిగొండ మృతికి రజకసంఘం సంతాపం

ములకలపల్లి, జూలై 27 ప్రభాతవార్త:

రజకవృత్తిదారుల జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు తండ్రి ముదిగొండ రాఘవులు సంస్మరణ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబులు హాజరై రాఘవులు చిత్రపటం వద్ద ఆదివారం నివాళులర్పించారు. ఆయన మండలానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శి



ముసలయ్య, నాయకులు రవికుమార్, నాగేశ్వరరావు, మధు, ఆదినారాయణ, రామ్మూర్తి, వెంకటనరసమ్మ, ప్రసాద్, కృష్ణ, పద్మావతి, సామాని తదితరులు పాల్గొన్నారు.




# మంత్రులను సత్కరించిన కొత్వాల

పాల్వంచ టౌన్, జూలై 27 – ప్రభాతవార్త:



పాల్వంచ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్షా సమావేశానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి వాగాటి శ్రీహరి లు హాజరయ్యారు. పాల్వంచకు వచ్చిన మంత్రులకు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో మంత్రులకు స్వాగతం పలికారు. మంత్రులను శాలువ,బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా స్టాల్స్ ను కొత్వాల పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, మాలోత్ కోటి నాయక్,చింతా నాగరాజు,వాసుమల్ల సుందర్రావు, డిష్ నాగేశ్వరరావు, సామ వెంకటరెడ్డి, ధారా చిరంజీవి, పాకాలపాటి రోశయ్య చౌదరి, బండి నాగరాజు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, పిట్టల రామారావు, ఇజ్జగాని రవి గౌడ్, సాంబయ్య, జీవీ రత్నం, అరుణ రెడ్డి, ఎం భవాని, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోనేరు పూర్ణ చంద్రరావు జన్మదిన వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, జూలై 27 – ప్రభాతవార్త:

మండలంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న కోనేరు నివాసంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి లయన్ కోనేరు పూర్ణ చందర్ రావు జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసిన అనంతరం శ్రీనగర్ కాలనీ లో మొక్కలు నాటటం మరియు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భద్రాద్రి జిల్లా ప్లానింగ్ అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి లయన్ కె సంజీవరావు భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తాళ్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా విశేష సేవలు అందించిన మాజీ మంత్రివర్యులు స్వర్గీయ కోనేరు నాగేశ్వరావు గారి అడుగుజాడల్లో అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి సీనియర్ లయన్ కోనేరు పూర్ణచంద్రరావు రానున్న రోజుల్లో కోనేరు ట్రస్టు ద్వారా మున్ముందు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. తన జన్మదినం సందర్భంగా ఈరోజు విరివిగా మొక్కలు నాటడం , పంపిణీ చేయడం పర్యావరణ పరిరక్షణ పట్ల వారికున్న సామాజిక బాధ్యతను తెలియజేస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆయనను ముఖ్య అతిథులు ఘనంగా శాలువాలు బొకే ల తో సన్మానించారు , ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ కోశాధికారి శ్రీశైలం జయ కుమార్ సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు దామోదర్ దాస్, మన్నెం జవహర్ రెడ్డి ,కూర శ్రీధర్, షేక్ దస్తగిరి, బాలు, బీసీ సంఘం నాయకులు ముత్యాల హనుమంత రావు, గుములా పురం సత్యనారాయణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుంది

- మల్లు నందిని విక్రమార్క
- ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన
- ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన
- గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు

ప్రభాతవార్త ముదిగొండ :





బడుగు,బలహీన వర్గాల,పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని గిడ్డింగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వము ఇందిరమ్మ మంజూరులో,భాగంగా మండలపరిధిలో మేడేపల్లి,వెంకటాపురం ముదిగొండలలో అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు మల్లు నందినితో కలిసి ఆదివారం ఆయన పర్యటించారు.ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు లాంచనీయంగా శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మేలు జరిగిద్దన్నారు.గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇండ్లు ఇచ్చిన చరిత్ర లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించిందన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.మధిర నియోజకవర్గాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లక్షల కోట్ల తో అభివృద్ధి పదములో నడిపిస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఉచిత బస్సు ప్రయాణం,రూ 500 కే గ్యాస్,పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం,రేషన్ కార్డులు మంజూరుతోపాటు,విద్య,వైద్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వము కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమేనన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మధిర డివిజన్ బిబ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,గ్రామ మాజీ సర్పంచ్ లు కొత్తపల్లి నాగలక్ష్మి,సామినేని రమేష్,మాజీ ఉపసర్పంచ్ బి రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు శీను,సిమ్మసర్తి ఎల్లయ్య, కొత్తపల్లి నరసింహ,చెరుకుపల్లి జగన్, వల్లూరి భద్రారెడ్డి,గుడిపూడి బుచ్చిరామయ్య,పసుపులేటి దేవేంద్రం,గుడిపూడి ఝాన్సీ రాణి , ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల్లో పారిశుధ్యాన్ని ముమ్మరంగా చేపట్టాలి

- జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామారావు

బోనకల్, ప్రభాతవార్త :



గామాల్లో పారిశుద్ధ్యన్ని ముమ్మరంగా చేపట్టాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామారావు అన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఆదేశాల మేరకు ఆదివారం అన్ని గ్రామాలలో డ్రై డే కార్యక్రమాలు ఫీవర్ సర్వే నిర్వహించారు. ఇట్టి సర్వే ను పర్యవేక్షించడానికి గానూ ఆయన హాజరయ్యా రు. బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ముష్టికుంట్ల గ్రామములో తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఓపి రికార్డు, ఫార్మసీ స్టాక్ రిజిస్టర్, ల్యాబ్ టెక్నీషియన్ రికార్డు లు పరిశీలించారు. అనంతరం ముష్టికుంట్ల గ్రామములో జరుగుతున్న ఫీవర్ సర్వే ను పరిశీలించారు. ప్రతి ఫీవర్ కేసు ను ఆప్లైన్ లో నమోదు చేసి, ప్రతిరోజూ ఫాలో అప్ చేసుకోవాలని సూచించారు అదేవిధంగా డ్రై డే కార్యక్రమాలు క్షేత్ర స్థాయి లో చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామంలో శానిటేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండల పరిధిలో నీ తూటికుంట్ల గ్రామంలో జరుగుతున్న ఫీవర్ సర్వే ను డి ఎల్ పి ఓ రాంబాబు , బోనకల్ ఎంపీడీవో రురావత్ రమాదేవి, బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతి పరిశీలించారు. అనంతరం బోనకల్ గ్రామంలో బస్ స్టాండ్ సెంటర్ లో ఉన్న డ్రైనేజీ కాలువ ను చూసి అందులో చెత్త ను తీయించమని పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేశారు. డ్రైనేజీలో ఆయిల్ బాల్స్ వేయించ మని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వ్యాకరణ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, ఏఎన్ఎంలు సరస్వతి, మేరీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానకు నూతన భవనం మంజూరు చేయాలి..

- గ్రామంలో ముందస్తు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి: సిపిఐ

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ముష్టికుంట్ల పల్లె దవాఖానకు నూతన భవనం మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ముష్టికుంట్లలో పల్లె దవాఖాన, బీసీ కాలనీ, చెరువు బజారు ను సిపిఐ గ్రామ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా యంగల మాట్లాడుతూ.. పల్లె దవాఖాన నిర్మాణం జరిగి నేటికి 30 ఏళ్లు గడిచి శిథిలావస్థకు చేరిందని అన్నారు. బోనకల్ ఖమ్మం ప్రధాన రహదారి పక్కన పల్లం లో ఉండడం తో వర్షం నీరు చేరి దోమలకు ఆవాసం గా మారిందని అన్నారు. ఎన్నో ఏళ్ళుగా రోగులకు, గర్భిణులకు వైద్య సేవలు అందించిన పల్లె దవాఖాన నేడు ప్రమాదకరంగా దర్శనమిస్తుందని అవేదన వ్యక్తం చేశారు. సిపిఐ పక్షాన అనేక మార్లు సమస్య పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులు దృష్టి కి తీసుకువెళ్ళామని అన్నారు. బీసీ కాలనీ ముంపు సమయం లో వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు దృష్టికి సిపిఐ గ్రామ శాఖ తీసుకెళ్లిందని, అయినప్పటికీ సమస్య పరిష్కరించలేదని అన్నారు. ఇప్పటికైనా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించి నూతన భవనం మంజూరు చేయాలని కోరారు. అనంతరం బీసీ కాలనీ, చెరువు బజార్ కాలనీ వాసులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది కురిసిన వర్షాలకు బీసీ కాలనీ మునిగిందని, ముందస్తు చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామంలో తక్షణమే పారిశుధ్య పనులు, డ్రైనేజీ లు, కాలువల పూడిక తీత పనులు చేపట్టాలని కోరారు. బస్ స్టాండ్ సమీప సిమెంట్ రోడ్డు ఆక్రమణ గురై వాహన దారులకు, పాద చారులకు ఇబ్బందులు గురై అవుతున్నారని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్మశాన వాటిక లో విద్యుత్ మోటర్ ఏర్పాటు చేసి నీటి వసతి కల్పించాలని కోరారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ సైదులు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆ కె న పవన్, ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, డి హెచ్ పి ఎస్ నాయకులు కాకటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీపీఎం మధిర డివిజన్ జనరల్ బాడీ సమావేశం

ముదిగొండ ప్రభాతవార్త:



మండల కేంద్రమైన ముదిగొండలోని నవతేజ ఫంక్షన్ హాల్ నందు నేడు మధ్యాహ్నం 12 గంటలకు ముదిగొండ మండల సీపీఎం పార్టీ అధ్వర్యంలో మధిర డివిజన్ స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాలు మధిర, ముదిగొండ, ఎర్రుపాలెం, చింతకాని, బోనకల్ మండలల నుండి 300 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని కార్యదర్శి బట్టు పురుషోత్తం తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మాజీ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బండి పద్మ, మధిర డివిజన్ కార్యదర్శి మాడుపల్లి గోపాలరావు పాల్గొంటారని, ఈ జనరల్ బాడీ సమావేశానికి ఎంపికైన ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# కార్మిక పక్షపాతి జీబి నాగరాజు ఆశయ సాధన కోసం కృషి చేయాలి...

కొత్తగూడెం టౌన్, జూలై 27 - ప్రభాతవార్త:



స్థానిక రుద్రంపూర్ సిపిఎం కార్యాలయం నందు అమరజీవి కామ్రేడ్ జిబి నాగరాజు రెండవ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ముందుగా నాగరాజు చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు గోసు సుబ్బారావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ మాట్లాడుతూ జీబీ నాగరాజు కార్మిక పక్షపాతిగా, ప్రజా కళాకారుడిగా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తిత్వం జీబీ నాగరాజుది అని ఆయన అన్నారు. నాగరాజు అన్న ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ కార్యకర్తలు అభిమానులు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొత్తగూడెం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్ సిపిఎం సీనియర్ నాయకురాలు గోసుకమల,టోపీ సత్యనారాయణ, యూసఫ్ అలీ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

కొత్తగూడెం, జూలై 27 - ప్రభాతవార్త:



జూలై 28 వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# అవినీతికి అడ్డాగా తహసిల్దార్ కార్యాలయం..!

-పైసలిస్తే తప్ప ముందుకు కదలని ఫైల్
-ప్రత్యేక రాజ్యాంగం అమలు చేస్తున్న తహసిల్దార్
-ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు

**తిరుమలాయపాలెం, జూలై 27( ప్రభాత వార్త) :**
తిరుమలాయపాలెం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది. పలు ధృవ పత్రాలు, భూమి రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకి నిబంధనల ప్రకారం పని చేయకుండా రెవెన్యూ ఉద్యోగులు కొర్రీలు పెట్టి చుక్కలు చూపెడుతున్నారు. తక్షణమే పని కావాలంటే వారికి అడిగినంత సొమ్ము ముట్టజెప్పాల్సిందే. లేకపోతే పని చేయకుండా ముప్పై మూడు తిప్పలు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. మండలంలోని నలభై గ్రామ పంచాయితీలకు చెందిన ప్రజలు తహసీల్దార్ కార్యాలయంనకు రావాలంటేనే భయపడుతున్నారు. ప్రధానంగా సంబంధిత ధృవ పత్రాలను పొందటం కోసం వచ్చే విద్యార్థులు, భూమి రిజిస్ట్రేషన్ కోసం వచ్చే రైతులకి పని జరుగక చుక్కెదురవుతుంది. భూమి క్రయ, విక్రయాల అనంతరం రిజిస్ట్రేషన్ కోసం మీ సేవలో స్లాట్ బుక్ చేసుకున్న రైతులకు భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా ముప్పు తిప్పలు పెడుతున్నారని బాధితులు వాపోతున్నారు. రెవెన్యూ చట్టంలో లేని నిబంధనలను సాకుగా చూపుతూ భూమి రిజిస్ట్రేషన్ చేయడం లేదు. ఇదేమిటని అడిగితే అధికార దర్పం ప్రదర్శిస్తూ, సరైన సమాధానం చెప్పకుండా సామాన్య రైతులను తీవ్రంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**తహసీల్దార్ కి ప్రత్యేక రాజ్యాంగం..!**
ఇదంతా ఒక ఎత్తయితే ఇక తహసీల్దార్ వ్యవహారం మరో ఎత్తు. సదరు తహసీల్దార్ సమయపాలన పాటించకుండా విధుల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రెవెన్యూ శాఖ కే మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్నారు. పలు వినతులు, ధృవ పత్రాలు, భూ రిజిస్ట్రేషన్ కోసం బాధితులు తహసీల్దార్ కార్యాలయంనకు వస్తే మేజి స్ట్రేట్ అందుబాటు లో ఉండక, ఆయన ఎప్పుడు వస్తాడో తెలియక తలలు వట్టుకుంటున్నారు. అందరు ఉద్యోగులు ప్రభుత్వ నియమావళి ప్రకారం సమయపాలన పాటిస్తూ విధులకు హాజరవుతుంటే ఈయన మాత్రం అవేమి పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తనకేదో ప్రత్యేక రాజ్యాంగం ఉన్నట్లుగా ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారు. దీంతో తహసీల్దార్ కార్యాలయంనకు వచ్చే ప్రజలు, బాధితులు వచ్చిన పని జరుగక నానా అగచాట్లు పడుతున్నారు. భోజన కార్యక్రమం విరామ సమయంలో ఇంటికి వెళ్లిన తహసీల్దార్ కార్యాలయం మూసే సమయంలో తిరిగి విధులకు హాజరవుతూ బాధితులకి కావల్సిన పని చేయకుండా పదే పదే కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని రోదిస్తున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి వ్యవహారానికి అడ్డుకట్ట వేయకపోతే ముున్ముందు ప్రజలు తిరుగుబాటు చేసే ప్రమాదం లేకపోలేదు.



# జక్కంపూడిని జన్మజన్మలకు మర్చిపోను..

## రాజకీయ నిర్ణయాలు ప్రజాహితం కోసమే చేశా...

## మంత్రి తుమ్మల



**తల్లాడ, జులై 27, ప్రభాతవార్త**
తన నలభై సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో అనేక కష్టనష్టాలు ఎదురైనా.. చిన్న చూపు చూసినా.. అవమానాలు ఎదుర్కొన్నా.. ఎన్నికల్లో గెలిచినా.. ఓడినా.. నన్ను వీడకుండా నాతో కలిసి జీవితాంతం పయనించిన జక్కంపూడి కృష్ణమూర్తిని జన్మజన్మలకు మర్చిపోలేనని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బిల్లుపాడులో కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత ల ప్రధమ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ఆయన తనయుడు జక్కంపూడి కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తుమ్మల మాట్లాడుతూ తనకు దివంగత ఎన్టీ రామారావు రాజకీయ భవిష్యత్తు ఇవ్వగా గుండె ధైర్యంతో 43 సంవత్సరాల్లో రాజకీయాల్లో తనతో కలిసి నాయకులు స్థిరంగా ఉండలేరని గుండె ధైర్యంతో, ప్రజాభిమానంతో, ఎన్టీఆర్ దయతో 43 సంవత్సరాలు ప్రజలతో కలిసి పనిచేసే అవకాశం కల్పించారని, అలాంటి వారిలో జక్కంపూడి కృష్ణమూర్తి అగ్రగణ్యుడు అని తుమ్మల కొనియాడారు. రాజకీయ సందర్భంలో కూడా ఎప్పుడు ఏ మార్పు వచ్చినా ప్రజాహితం కోసమే నిర్ణయాలు తీసుకున్నాం తప్పా స్వార్థం కోసం కాదని తుమ్మల స్పష్టం చేశారు. ఆనాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసమే ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంతో మమేకమై రైతుల సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకోవడం జరిగింది తప్పా.. ఈ పదవి అంత కంటే ఎక్కువ కాదని కుండబద్దలు కొట్టారు. విధిని ఎవరూ తప్పించలేరని, కృష్ణమూర్తి లేని సంవత్సరం ఆనందంగా గడపలేకపోయానని తుమ్మల భావోద్వేగానికి లోనై మాట్లాడలేకపోతున్నాను అన్నారు.

**గెలుపును జక్కంపూడి ఆస్వాదించలేకపోయారు..**

**ఎమ్మెల్యే రాగమయి...**

తన గెలుపు కోసం విశేషంగా కృషిచేసిన జక్కంపూడి కృష్ణమూర్తి గెలిచాక ఆస్వాదించలేకపోయారని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచారం సమయంలో తనలో బాధగానే ఉన్నా.. బాధను పక్కన పెట్టి ప్రతి గ్రామంలో తనను నాయకులు, కార్యకర్తల వద్దకు తీసుకువెళ్ళి గెలుపు కోసం తీవ్రంగా కృషిచేశారని, తన గెలుపు కోసం అంకితభావంతో పనిచేసిన జక్కంపూడిని గ్రామస్థులు ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్, సాధు రమేష్‌రెడ్డి, మారెళ్ళ లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్లు దిరిశాల నరసింహారావు, తూము వీరభద్రరావు, మాజీ సర్పంచ్ అనుమోలు బుద్ధిసాగర్, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, గోవిందు శ్రీను, సామినేని రామప్పారావు, జక్కంపూడి కిషోర్, చంద్రశేఖర్, అడపా అనిల్ చౌదరి, డాక్టర్ రామకృష్ణ, దిరిశాల సత్యనారాయణ, కోడూరి రాము, దీవెల కృష్ణయ్య, సామినేని రమేష్, సంక్రాంతి భాస్కరరావు, దీవెల బాబు, తుమ్మలపల్లి రమేష్, సరికొండ రమణమ్మ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జడ్పీ సీఈఓ దీక్షా రైనా
-ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులపై ఆగ్రహం

**కూసుమంచి, (ప్రభాతవార్త) :**
వర్షాలు విపరీతంగా కురుస్తున్న నేపథ్యంలో సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జడ్పీ సీఈవో దీక్షా రైనా అన్నారు. కూసుమంచి మండలంలోని పాలేరు, నాయకన్ గూడెం, జీళ్లచెరువు, మల్లేపల్లి గ్రామాల్లో ఆమె పర్యటించి ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులు ప్రజలకి ప్రబలకుండా గ్రామాల్లో డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నిత్యం గ్రామాల్లో బ్లీచింగ్ చల్లడంతో పాటుగా దోమల నివారణకు తీమోపాస్ ను పిచికారీ చేయాలని సూచించారు. డ్రై డే కార్యక్రమాలు నిర్వహించడంతో పాటుగా దోమల బారిన పడకుండా దోమల తెరలు వాడేలా ప్రజలకి అవగాహన కల్పించాలని కోరారు. అదే విధంగా ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేస్తూ విధిగా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని కార్యదర్శులకు సూచించారు. పాలేరు బస్టాండ్



ను సందర్శించి ఆవరణలో ఉన్న రోడ్ సమస్య గురుంచి ఖమ్మం బస్ డిపో మేనేజర్ తో చరవాణిలో మాట్లాడారు. నాయకన్ గూడెం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి, ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు విష జ్వరాలు వ్యాపించకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

**పాఠశాలకు తాళం వేయడంపై ఆగ్రహం..**


ఈ నెల 23 న నాయకన్ గూడెం ప్రాథమిక పాఠశాలకి మధ్యాహ్న సమయానికే తాళం వేసి ఇంటి బాట పట్టిన విషయం పై సీఈఓ దీక్షా రైనా వివరాలు ఆరా తీశారు. పాఠశాలను సందర్శించి, పలు రికార్డులను పరిశీలించారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ లీవు పేరుతో విధులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయుల వివరాలు, సంబంధిత పత్రాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకన్ గూడెం నుండి జీళ్ళచెరువు, కూసుమంచి నుండి మల్లేపల్లి వరకు వనమహోత్సవంలో మొక్కలు నాటబోయే పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీడీఓ రామచందర్ రావు, మండల వైద్యాధికారి సాయికుమార్, ఎంఈఓ రాయల వీరస్వామి, ఏపీఓ అప్పారావు, కార్యదర్శులు రాజేష్, ఉపేందర్, హరీష్, రవి శంకర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం

-ఏళ్ళు గడిచినా పూర్తి కాని డ్రైనేజీ

**అశ్వాపురం(ప్రభాత వార్త) :**
మొండికుంట గ్రామంలో మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్ళే ప్రధాన రహదారి కి రెండు ప్రక్కలా సుమారు కోటి రూపాయల పైచిలుకు వ్యయంతో డ్రైనేజీ మంజూరు అయినది శంకుస్థాపన చేసి పనులు కూడా మొదలు పెట్టారు. సదరు కాంట్రాక్టు పనులు దక్కించుకున్న సదరు గుత్తేదారు 80 శాతం పనులు పూర్తి చేసి పనులు ఆపారు. మద్యమద్యలో డ్రైనేజీ నిర్మాణం ఆపినారు. అసంపూర్తిగా నిర్మాణం చేసిన డ్రైనేజీ వల్ల ఎక్కడికక్కడ నీళ్లు నిలిచి దోమలు వృద్ధి చెంది



విషజ్వరాలు సోకుతున్నాయి. సంబంధిత అధికారులు,, డ్రైనేజీ నిర్మించక పోవటం వలన గ్రామంలో మళ్ళీ పాత వ్యవస్థే పునరావృతం అవుతుందని గ్రామస్థులు, వ్యాపారస్థులు వాపోతున్నారు. డ్రైనేజీ ఏర్పాటు చేసిన దగ్గర మధ్యమధ్యలో కల్వర్టు లు ఏర్పాటు చేయక పోవటంతో తిరిగి నీళ్లు రోడ్డు మీదకే వస్తున్నాయి. వర్షపు నీళ్లు డ్రైనేజీ లోకి మళ్ళించక పోవటంతో మెయిన్ రోడ్డు పై నీళ్లు నిలిచి రోడ్డు ధ్వంసమై గుంతలమయం అయ్యింది. కొండనాలుక కు మందేస్తే వున్న నాలుక వూడినట్టు వుంది ఆర్ అండ్ బి శాఖ పనితీరు వర్షపు నీళ్లు రోడ్డు మీది నుండి డ్రైనేజీ ద్వారా బయటకు వెళ్లాలి కానీ వీళ్ల పనితీరు వల్ల వున్న రోడ్డుపై ప్రవహించి రోడ్డు ధ్వంసమై పోతుంది. వర్షం పడ్డప్పుడు రోడ్డుపై నీళ్లు నిలిచి రోడ్డు మీద ఏర్పడ్డ గుంటలు కనపడక వాహన దారులు ప్రమాదాలకు కూడా గురవుతున్నారు. 2023 లో మొదలుపెట్టిన డ్రైనేజీ నిర్మాణం 2024 జనవరి కల్లా 80 శాతం పనులు పూర్తి అయితే మిగిలిన 20 శాతం పనులు ఇంతవరకు పూర్తి చేయలేదు. ఖచ్చితంగా ఇది ఆర్ అండ్ బి శాఖ అధికారుల నిర్లక్ష్యమేనని, నిర్మాణం పై పర్యవేక్షణే కరువయ్యిందని ప్రజలు అనుకుంటున్నారు. కోట్ల రూపాయల నిధులు బూడిద లో పోసిన పన్నీరు లా కాకుండా ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి శాఖ వారు నిద్రమత్తు వీడి సంబంధిత గుత్తేదారుతో సంప్రదింపులు జరిపి త్వరగా ఈ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయాలని మొండికుంట గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# భద్రాద్రి బ్యాంక్ క్రమశిక్షణకు మారుపేరు

**-శాఖోపశాఖలుగా బ్యాంక్ విస్తరించడం అభినందనీయం**
**-హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు**
**-అట్టహాసంగా బ్యాంక్ 28వ మహాజన సమావేశం**




ఖమ్మం జూలై 27, ప్రభాత వార్త: భద్రాద్రి బ్యాంక్ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని, కష్టమర్ల ఆశీస్సులు వ ల్లశాఖోపశాఖలుగా బ్యాంక్ విస్తరించడం అభినందనీయమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు అన్నారు. భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 28వ వార్షిక సర్వసభ్య సమావేశం ఆదివారం ఖమ్మం, దాబాల బజార్ లోని వాసవీ కళ్యాణ మండపం లో కన్నుల పండువలా జరిగింది. ఈ మహాజన సభకు బ్యాంకు వాటాదారులు హాజరుకాగా బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు మాట్లాడుతూ..రాష్ట్రం లోని అర్బన్ బ్యాంకులలో ఒక అగ్రగామి బ్యాంకుగా ఎదిగిందనీ అన్నారు. బ్యాంక్ చైర్మన్, ఇతర పాలకవర్గ సభ్యులు సక్రమమైన చర్యలను సకాలంలో తీసుకుంటూ వాటిని సిబ్బంది సక్రమంగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంతోనే భద్రాద్రి బ్యాంక్ యొక్క విజయ పరంపర కొనసాగుతున్నదని ఆయన అభినందించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జాయింట్ రిజిస్ట్రార్ జిల్లా సహకారశాఖ అధికారి జిల్లా సహకార సాఖాధికారి గట్టు గంగాధర్ మాట్లాడుతూ.. భద్రాద్రి బ్యాంక్ ఖమ్మం జిల్లాకే తలమాణికంగా నిలచిందనీ 1997 అక్టోబర్ 4 న ప్రారంభమైన బ్యాంక్ అంచలంచలుగా ఎదుగుతూ ఇప్పటికి 23 శాఖలుగా విస్తరించడం అభినందనీయమనీ కొనియాడారు. ముందుగా ఈ సభకు అధ్యక్షత వహించిన బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి గారు 202425 ఆర్థిక సంవత్సరానికిగానూ వార్షిక నివేదికను 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను సభ్యుల ముందు ప్రవేశపెట్టి ఆమోదం పొందారు. గత 28 సంవత్సరాలుగా బ్యాంక్ ఎలా అభివృద్ధిపథంలో నడుస్తుందో సభ్యులకు వివరించారు. 202425 ఆర్థిక సంవత్సరానికిగానూ ముగిసిన మార్చ్ 31 నాటికి డిపాజిట్లు రు.598.96 కోట్లకు గానూ ఋణములు రు.365.99 కోట్లుగానూ బ్యాంక్ నికర లాభం రు.880.31 లక్షలు ఉన్నాయని తెలిపారు. బ్యాంక్ వైస్ ఛైర్మన్లు సన్నె ఉదయ్ ప్రతాప్, వేములపల్లి వెంకటేశ్వర రావు , రిసెప్షన్ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో బ్యాంక్ డైరెక్టర్లు దేవత రాజారావు, బులుసు సాంబమూర్తి, మద్ది పిచ్చయ్య, రాజ్ పురోహిత్ చెన్ సింగ్, వై.వి.యస్. రావు, రంగా నాగ శ్రీనివాస రావు, దారా జీవన్ రాం, కర్నపూడి నర్మద, కపిలవాయి జయప్రద, బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ సభ్యులు సి.జి. శాస్త్రి, పైడిమర్రి సత్యనారాయణ, ప్రొఫెసర్ వసుమర్తి మధుసూధన రావు, బ్యాంక్ అన్ని శాఖల మేనేజర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎల్.వి.ఎస్. ప్రసాద్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**-ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి**
**-పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కాంపాటి పృథ్వి,అనిల్**




ఖమ్మం విద్యా విభాగం,జూలై 27, ప్రభాత వార్త: ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వాల మాదిరిగానే వ్యవహరిస్తున్నాయని పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ విమర్శించారు. ఆదివారం వారు ఖమ్మంలో విలేకరులతో మాట్లాడుతూఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ ల పేరుతో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి కమిషన్ల కోసం మాత్రమే వాటిని ముందుకు తీసుకొస్తా ఉన్నారే తప్ప రాష్ట్రంలో గురుకుల విద్య, పాఠశాల విద్యలో మౌలిక వసతులు మెరుగుపరిచి సొంత బిల్డింగ్ ఏర్పాటు చేసే ఆలోచన చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకపోవడం మూలాన విద్య ప్రజలకు భారం అవుతున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని ఇచ్చిన హామీ తుంగల తొక్కారని ఆరోపించారు. ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లాఅధ్యక్షులు లక్ష్మణ్ ఉపాధ్యక్షులు సాధిక్, వినయ్ సహాయ కార్యదర్శులు యశ్వంత్, శశి కిరణ్ జిల్లా నాయకులు. నాసిర్, పృథ్వి, కార్తీక్, సందీప్, సురేష్,ప్రసాద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోనూ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి

**-టియుడబ్ల్యూజె (ఐజెయు)**



ప్రభాతవార్త /ఖమ్మం : తెలంగాణలో జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల మాదిరి పింఛన్ సౌకర్యం కల్పించాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమిళనాడు, కేరళ, బీహార్ తదితర రాష్ట్రాలు జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యాన్ని అమలు చేస్తున్నాయని ఈ క్రమంలోనే బీహార్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి పింఛన్ ను రూ.15వేలకు పెంచడం పట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) హర్షం వ్యక్తం చేసింది. తెలంగాణలోనూ అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరింది. అక్రిడేషన్ల ప్రక్రియ ఆలస్యమవుతుండడంతో హెల్త్ కార్డులపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో క్యాష్లెస్ వైద్యం అందించేవిధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని దానితో పాటు ప్రభుత్వమే జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రీమియం చెల్లించాలని వెంకటేశ్వర్లరావు, పాపారావు లు కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించేవిధంగా అన్ని ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రభుత్వమే ప్రత్యేక జీవో జారీ చేయాలని వారు కోరారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

## యూరియా డిపిపి స్టాకును పరిశీలించిన అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమిషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ

**రఘునాధపాలెం జూలై 27 ప్రభాత వార్త**



రఘునాధపాలెం మండలం వివి పాలెం సొసైటీలో డిఏపి యూరియా స్టాక్ ను అగ్రికల్చర్ ప్రొడక్షన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్ర మోహన్ ఐఏఎస్ ఆదివారం పరిశీలించడం జరిగింది. సొసైటీ మరియు ప్రైవేట్ డీలర్లు తప్పనిసరిగా యూరియా మరియు ఇతర ఎరువుల స్టాక్ బోర్డును విధిగా షాప్ నందు డిస్ప్లే చేయాలని అదేవిధంగా లీళిశి కంటే ఎక్కువగా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించడం జరిగింది. అదేవిధంగా వివి పాలెం సొసైటీ నందు కొంతమంది రైతులతో ముచ్చటించటం జరిగింది. రైతులను యూరియా మరియు ఇతర ఎరువు కట్టలు సకాలంలో అందుతున్నాయా లేదా సరిపోయినంత ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య , ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు , సొసైటీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమంతరావు , మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, , ఖమ్మం జిల్లా వ్యవసాయ కార్యాలయ వ్యవసాయ టెక్నికల్ అధికారి పవన్ కుమార్ , వ్యవసాయ విస్తరణ అధికారి శిరణ్మయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.




## ఆలోచింపజేసిన కిడ్నాప్ నాటిక

**ఖమ్మం కల్చరల్ జూలై 27 ప్రభాతవార్త:**



నెలనెల వెన్నెల కార్యక్రమంలో భాగంగా ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి ప్రదర్శించిన కిడ్నాప్ నాటిక ప్రేక్షకుల ను ఆలోచింపజేసింది. కాట్రపాడు ఉషోదయ కళానికేతన్ సమర్పించిన కిడ్నాప్ నాటిక గొప్ప సందేశాన్ని ఇచ్చింది కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని తెలియజేస్తూ ప్రదర్శించిన నాటిక ఆద్యాంతం ప్రేక్షకులను రంజింపజేసింది. ఈ నాటికకు రచన దర్శకత్వం చెరుకూరి సాంబశివరావు వహించారు. కళాకారులు తమ పాత్రను అద్భుతంగా ప్రదర్శించారు. ప్రదర్శనకు ముందుగా నిర్వహించిన సభలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రాచీన కళలను ప్రోత్సహించాలని కోరారు ఎంతో ఉల్లాసాన్నిచ్చే నాటకాలు ప్రేక్షకులను హత్తుకునే విధంగా సందేశాత్మకంగా ఉంటాయన్నారు. పిల్లలకు నాటకాలు చూపించాలని ఆయన సూచించారు. సంక్రాంతి షార్ట్ ఫిలిం యాక్టర్లకు దర్శకుడు కి ఘన సన్మానం నిర్వహించారు.మీ సభకు మూటమరి జగన్నాథం అధ్యక్షత వహించగా ఏఎస్ కుమార్ ఆత్మీయ అతిథులు కాళ్ల పాపారావు, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు , కొత్త పెళ్లి శేషు జాబిశెట్టి పాపారావు సదానందం ఒక వ్యాఖ్యాత రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కార్పోరేటర్ కమర్తపు మురళి దంపతులు

**ఖమ్మం కల్చరల్ జూలై 27 ప్రభాతవార్త:**



ఖమ్మం ముస్తాఫ్ నగర్ స్థానిక 24వ డివిజన్ ముత్యాలమ్మ తల్లి గుడి లో ముత్యాలమ్మ తల్లి బోనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళి దంపతులు పాల్గొని ప్రారంభించి అమ్మవారిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి అందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో , పిల్లాపాపలతో , పాడి పంటలతో , సిరి సంపదలతో మళ్లీ వచ్చే సంవత్సరం శ్రావణమాసం బోనాలు మీకు సమర్పించేలా చూడాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో గంగశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ , రేక లక్ష్మణ్ , వరద వెంకన్న , పోలూరి నాగార్జున మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## శ్రావణమాసం ముత్యాలమ్మ అమ్మవారికి మొదటి బోనాలను అర్పించిన రజక సంఘం

**ఖమ్మం కల్చరల్ జూలై 27 ప్రభాత వార్త:**



ఖమ్మం చర్చి కాంపౌండ్ లో ఉన్న ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి మొట్టమొదటి బోనాలను రజక సంఘం కులస్తులు సమర్పించారు . సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో తరాల నుండి శ్రావణమాసం లో మొదటి ఆదివారం మొట్టమొదటి బోనాలను రజక కులస్తులు అర్పించవలసిందిగా కొన్ని తరాలుగా వస్తుందని పేర్కొన్నారు . ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన 24 డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి దంపతులను వన్ టౌన్ రజక సంఘం అధ్యక్షులు గోలి రామారావు , 25వ డివిజన్ రజక సంఘం మహిళా అధ్యక్షురాలు చింతల రేణుక 24 , 25 డివిజన్ ప్రజలు పాల్గొన్నారు .

## పరిషత్ నాటక పోటీలకు ఎంపి రామసహాయంను ఆహ్వానించిన బృందం



**ఖమ్మం కల్చరల్ జులై 27 ప్రభాతవార్త:**

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ని నెల నెలా... వెన్నెల బృందం ఆదివారం కలిసి ఆగస్టు 7, 8, 9 ,10 తేదీలలో జరిగే పరిషత్ నాటక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా రామసహాయం రఘురాం రెడ్డి తప్పకుండా వచ్చే ప్రయత్నం చేస్తానని వీలైన సహాయం మీకు అందిస్తానని అన్నారు. ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ గారి పర్యవేక్షణలో రేపు జరిగే పరిషత్ నాటక పోటీలకు కళాకారులు, కార్యకర్తలకు భోజన, వసతి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఖమ్మం జిల్లా కళావైభవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఇనుమడింపజేస్తున్న నెల నెలా... వెన్నెల నిర్వాహకులను అభినందించారు. ఎంపి ని కలిసి ఆహ్వానించిన వారిలో అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు మోటమర్రి జగన్మోహన్రావు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానంద్, ఏపూరి లింగయ్య, దండగల రాంబాబు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరపాలక సంస్థలో డీఆర్ఎఫ్ సిబ్బందికి విపత్తు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ



**ఖమ్మం కార్పొరేషన్ జూలై 27 ప్రభాతవార్త:**

మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (దీళిసీ) బృందానికి 10 రోజుల పాటు విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ శిక్షణలో భాగంగా విపత్తులు సంభవించినప్పుడు సిబ్బంది తమను తాము ఎలా రక్షించుకుంటూ, ప్రజలను ఎలా సురక్షితంగా కాపాడాలి అనే అంశాలపై ప్రాథమికంగా అవగాహన కల్పించడం జరిగిందిప్రత్యేకంగా వరదల సందర్భంలో బోట్ ఎలా ఆపరేట్ చేయాలి, వరద ప్రభావిత ప్రాంతాలకి ఎలా చేరుకోవాలి, ప్రజలను ప్రమాదం లేకుండా సురక్షిత ప్రాంతాలకు ఎలా తరలించాలి అనే అంశాలపై ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. రోప్ రెస్క్యూ, దిశిళి (హృదయ ఆపద్బాంధవిక చర్యలు), ఫ్లోటింగ్ డివైసెస్ వినియోగం, ప్రాథమిక వైద్యం, రక్షణ సామగ్రి వినియోగం వంటి కీలక అంశాలపై అనుభవజ్ఞులైన నిపుణుల ద్వారా శిక్షణ కొనసాగుతోంది.ప్రత్యక్షంగా రెస్క్యూ సామగ్రితో ప్రాక్టికల్ డెమోస్ ఇవ్వడం ద్వారా దీళిసీ సభ్యుల పనితీరును మెరుగుపరచే దిశగా ఈ శిక్షణ కొనసాగుతోంది. విపత్తుల సమయంలో సమర్థంగా స్పందించేందుకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే ఈ శిక్షణా శిబిరం ముఖ్య లక్ష్యం.

## అతిగా యూరియా వాడితే అనర్థమే

- పచ్చి రొట్ట పంటలతో రైతులకు లాభాలు
- సేంద్రియ ఎరువులను వాడండి
- రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించండి
- క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించిన కామేపల్లి ఏవో బి.తారా దేవి





**కామేపల్లి, జూలై 27 ప్రభాతవార్త:**

అతిగా యూరియా వాడకం వలన ప్రయోజనం శూన్యమని మండల వ్యవసా య అధికారి బి.తారా దేవి తెలిపారు.కొండాయిగూడెం రెవిన్యూ లో ఆదివారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించారు.యూరియా వాడ కం పై రైతులకు పలు సలహా లు,సూచనలు చేశారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించే లక్ష్యంగా ముఖ్యంగా నత్రజని సంబంధ ఎరువు యూరియా వాడకం తగ్గించే దిశగా పచ్చిరొట్ట పంటల సాగు,వాటిని కలియ దున్నడం వల్ల కలిగే లాభాలపై క్షేత్రస్థా యిలో రైతులకు విస్తృతంగా వ్యవసాయ శాఖ ద్వారా అవ గాహన కల్పించారు.సీజన్ ముందుగానే పచ్చిరొట్ట విత్త నాలు జీలుగు,జనుములు విత్తనాలను 50 శాతం సబ్సి డీపై రైతులకు అందించడం జరిగిందని కామేపల్లి మండల వ్యాప్తంగా 276.30 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .మోతాదుకు మించి ఎక్కువ యూరియాను వాడడం వల్ల రైతులకు పంటల దిగుబడి పెరుగుతుందని అపోహ పడు తున్న నేపథ్యంలో రైతులకు తక్కువ మోతాదులో యూరి యా వాడాల్సిందిగా వ్యవసా య శాఖ ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగిం ది.కొండాయిగూడెం గ్రామంలో లకావత్ రాములు జనము విత్తనం వేసిన క్షేత్రాన్ని సంద ర్శించడం జరిగింది.జీలుగా, జనములు వంటి పచ్చిరొట్ట పంటల వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయని ముఖ్యం గా భూసారం పెంపుదల,సేంద్రి య కర్బన పదార్థం పెంపు, సూక్ష్మజీవుల అభివృద్ధి ,సూక్ష్మ పోషకాల లభ్యత ,నేల గుల్లబారటం కలుపు మొక్కల నివారణ, రసాయన ఎరువుల ఖర్చు తగ్గింపు,నీటి నిలుపుద ల శక్తి పెంపొందించడం,యూ రియా వాడకం 25 నుంచి 30 వరకు తగ్గింపు, చౌడు భూముల పునరుద్ధరణ ,వంటి ఎన్నో లాభాలు ఉన్నాయని వివరించారు.జీలుగు పంటను 40 రోజులపాటు పెంచి పూత రాకముందే నేలలో కలియ దున్ని నట్లయితే దాదాపుగా 8 నుంచి 12 టన్నుల జీవపదార్థం నేలలోకి చొప్పించడం ద్వారా నేలలో సమూల మార్పులు జరుగుతాయని,సూక్ష్మజీవు లకు వానపాములకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని ,సేంద్రియ కర్బన పదార్థం పెరగడం వల్ల వేసిన పోషకాలు అతి సులు వుగా మొక్కల వేర్ల ద్వారా అందడం జరుగుతుందని తెలిపారు.ఎరువుల వినియోగ సామర్థం పెరుగుతుందని, జీలుగా పప్పు జాతి పంట కాబట్టి ఇది గాలిలోని నత్రజనిని స్వీకరించి వేరు బుడిపెల ద్వారా నత్రజనినీ స్థిరీకరించడం ద్వారా రైతులు వాడాల్సిన యూరియాలో 25 నుంచి 30 తగ్గించుకోవడం ద్వారా రైతుల పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చుని, అదే విధంగా యూరియా మోతాదును తగ్గించడం ద్వారా మొక్కలలో చీడపీడల సమస్య తక్కువగా ఉంటుందని అన్నారు.అదే విధంగా పప్పు జాతి పంటలకు వేగంగా పెరిగే లక్షణం ఉండటం వల్ల పంటలలో వచ్చే కలుపు మొక్కలకు కంటే వేగంగా పెరిగి కలుపు మొక్కల పెరుగుదలను పరోక్షంగా నియంత్రిస్తుందని,వరి గడ్డి జాతికి చెందిన మొక్క, జీలుగా పప్పు జాతి మొక్క ,గడ్డి జాతి మొక్క నుండి పప్పు జాతి మొక్కలకు పంటల మార్పిడి చేయడం ద్వారా చీడపీడల వృద్ధి తగ్గించే అవకాశం ఉందని రైతులు పచ్చి రొట్ట పంట వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని వీటిని కలియ దున్నడం వలన అనేక దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు లకావత్ ప్రసాద్,లకావత్ శాంతి,వాంకుడోత్ మహేష్, జగదీష్,గాడిపల్లి శ్రీనివాసు పాల్గొన్నారు.

## ఘనంగా ఫాదర్ ప్రవీణ్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన క్రైస్తవ సోదరులు
- ఆర్.సి.యం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



**కామేపల్లి,జూలై 27 ప్రభాతవార్త:** కామేపల్లి ఆర్.సి.యం చర్చిలో కారేపల్లి విచారణ గురువులు రెవ.ఫాదర్ జి.ప్రవీణ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వ హించారు.ప్రార్థన కార్యక్రమం అనంతరం పంతులు శీలపాక వీరభద్రం సారధ్యంలో క్రైస్తవ సోదరులు ఫాదర్ ప్రవీణ్ జన్మదిన వేడుకలను పండుగ వాతావరణం లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ చేతుల మీదుగా చిన్నారులు, సంఘస్తు లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఫాదర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పంతులు శీలపాక వీరభద్రం, సంఘస్తులు చిప్పలపల్లి పుల్లయ్య, శీలపాక శేషయ్య, చిలుముల ఆనందరావు, చిలుముల శిలువ రాజు, బుట్టి ప్రభాకర్, శీలపాక మహేష్, చిలుముల రమేష్, ఉపేంద్రమ్మ, రీనా, మాగంటి నాగమణి, కురం రాంబాయమ్మ,తదితరులు పాల్గొని ఫాదర్ ప్రవీణ్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.




## డాక్టర్ అబ్దుల్ కలాంకు ఘననివాళి

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :**



భారతరత్న, మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ ఏపీజే అబ్దుల్కలాంకు మణుగూరు మండల కాంగ్రెస్ ఘననివాళి అర్పించింది. ఆదివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ప్రజాభవన్లో మండల కాంగ్రెస్పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమూల్యమైన బోధన, వారి ఆశయాలు నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తినిచ్చేవిధంగా ఉండేవని, కలలు కనడంవల్ల మాత్రమే ఫలితం రాదని వాటిని సాకారం చేసుకునేందుకు కృషిచేయాలని ఆయన ఇచ్చిన పిలుపును యువత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, నాయకులు శివసైదులు, రామిరెడ్డి, గాండ్ల సురేష్, కొర్లకుంట అప్పారావు, బొజ్జ త్రిమూర్తులు, కురం రవి, ఎస్కే అబ్దుల్లా, ఆదిలక్ష్మి, పల్లం నాగేశ్వరరావు, పొడుతూరి రవి, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## యోగాసన పోటీల్లో మణుగూరు విద్యార్థుల విజయభేరి

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :**



జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన యోగాసన పోటీల్లో మహాత్మాజ్యోతీబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన బాలురు విజయభేరి మోగించారు. అండర్-14 విభాగంలో ట్రెడిషనల్ యోగాసనాల పోటీలో గురుకులానికి చెందిన వల్లెపు వంశీ మొదటి బహుమతి సాధించారు. ఇదే పాఠశాలకు చెందిన జి.తరుణ్ రెండవబహుమతి, కొత్తపల్లి కౌశిక్ మూడవ బహుమతి సాధించారు. రిథమిక్ యోగాసనాల పోటీలో కొత్తపల్లి కౌశిక్ మొదటి సాధించగా పాయలి శివకుమార్ రెండవ బహుమతి, గంగాధర్ శ్రీరామ్ మూడవ బహుమతి సాధించారు. ఫార్వర్డ్ బెండ్ విభాగంలో వల్లెపు వంశీ మొదటి బహుమతి సాధించగా ఆత్మకూరి సాత్విక్ ఇదే విభాగంలో రెండవ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ముంజాల సురేష్ తమ గురుకులం నుంచి పోటీలో పాల్గొన్న విద్యార్థులు అన్నివిభాగాల్లోనూ విజేతలుగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. ఆగస్టులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఇదే తరహా ప్రయత్నంతో ముందుకు సాగే విధంగా శిక్షణనిస్తున్నట్లు పేర్కొన్నారు.

## వాకిటి శ్రీహరికి ఘనస్వాగతం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :**



మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి హోదాలో తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు కాంగ్రెస్పార్టీ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగ మేడారం

**ఓకొక్కటిగా అభివృద్ధిపనులు**

**వేలాదిమందికి పెట్రోల్ కొరత తీరింది,**

**సారలమ్మ పూజారి కాకసారయ్యకు**

**రుణపడి ఉంటారు**

**పెట్రోల్ కోసం ఇన్నాళ్లు ఇబ్బంది పడేది**

**మంత్రి సీతక్క**



*మేడారం ప్రభాతవార్త (జూలై 27)*



మేడారం అంటేనే దేశవ్యాప్తంగా సమ్మక్క సారలమ్మ జాతరని ఒకొక్కటిగా అభివృద్ధి చెందాలని అందరుకోరుకోవాలి. శిశు సంక్షేమం పంచాయతీ రాజ్ శాఖల మంత్రి సీతక్క అన్నారు. మేడారాన్ని ఆదివారం సందర్శించారు ఊరట్టం క్రాస్ రోడ్డులో సారలమ్మపూజారి కాకసారయ్య కొత్తగ పెట్రోల్ బంకును ఏర్పాటు చేశారు. ఈబంకును మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మేడారం పుణ్యక్షేత్రం ఆసియా ఖండంలోనే ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిందన్నారు. ఒకొక్కటిగా పనులు అభివృద్ధిలోకి రావాలని సూచించారు. మహజాతరకె కాకుండా మినిజాతరకు మామూలు రోజుల్లో ప్రతీరోజు వందలాది మంది భక్తులు తెలంగాణా జిల్లాల వ్యాప్తంగా కాకుండా పొరుగురాష్టాల నుంచి వాహనాలలో వస్తున్నారు. పెట్రోల్ కొరత ఏర్పడితె పస్రనొ జంగాలపెల్లినొ ఇబ్బందులు పడుతువెల్లేవాళ్లు, కాకసారయ్య మేడారం సమీపంలో ఊరట్టం క్రాస్ లొ పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం అందరి అదృష్టంగా బావించాలన్నారు. బంకు ఏర్పాటుతొ పెట్రోల్ కొరత లేకుండా పోయిందన్నారు ఎల్లకాలం అందుబాటులొ ఉంటుందని తెలిపారు. ఒకొక్కటిగా పనులు మేడారం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు .ఈకార్యక్రమంలొ మార్కెట్ కమిటి చైర్మెన్ రేగకళ్యాణి, గ్రంథాలయ చైర్మెన్, బానోత్ రవిచందర్ నాయక్ ,జిల్లా అద్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ అద్యక్షుడు గొల్లపెల్లి రాజెందర్, మండలకాంగ్రేసు అద్యక్షులు బొల్లుదేవెందర్ ముదిరాజ్, సాకారసంఘం చైర్మెన్ పులిసంపత్ గౌడ్, సినియర్ నేతబొల్లురమేష్ కుమార్, గౌరవమండల అద్యక్షులు జాలపు అనంతరెడ్డీ, మండల ఉపాద్యక్షులు ఇర్పనాగేశ్వరరావు, మాజిసర్పంచు ఇర్పసునీల్ దొర, మాజిసర్పంచు మంకిడినర్సిహస్వామి, యాశాడపుమల్లయ్య, సీతక్కయువసేన జిల్లా అద్యక్షులు చర్పరవీందర్, మాజి ఎం పి టీ సి బత్తినిరాజు బ్లాక్ కాంగ్రేసు,,మాజిసర్పంచు ముజాఫర్ ,నాయకులు, కార్యకర్తలు తదితరులు కాంగ్రేసులొ పలువురు చేరికలు జరిగాయి ఇతరపార్టీలకు చెందిన నాయకులకు సీతక్క కండువకప్పిచేర్చుకున్నారు. మేడారం ఏరియలొ కాంగ్రేసు పార్టి మాజి ఎం పి టీ సి బత్తినిరాజు,సాకారసంఘం చైర్మెన్, సీనియర్ నేత పీరీల వెంకన్న ఆద్వర్యంలొ బలోపితం అవుతుంది.

## జీ.పీ.ఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ

*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం కోసం అర్హతా పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జీ. ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు.అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా,పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 27 మంది అభ్యర్థులకు గాను, 26 మంది హాజరయ్యారని, ఒకరు గైర్హాజరు అయినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు 80 మంది అభ్యర్థులకు గాను 71 మంది హాజరయ్యారని,9 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు.లైసెన్స్డ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సెకండ్ సెషన్ లో జరిగే ప్లాటింగ్ పరీక్షకు పరీక్షకు 80 మంది అభ్యర్థులకు గాను 71 మంది హాజరయ్యారని, 9 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. గట్టి పోలీసు బందోబస్తు నడుమ ఎలాంటి కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించిన అదనపు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

**కామేపల్లి, జూలై 27 ప్రభాతవార్త:**



సింగరేణి మండలం కారేపల్లి కి చెందిన మారబోయిన రామచంద్రయ్య రమాదేవి ల కుమారుడు వంశీకృష్ణ పావని ల వివాహ నిశ్చయ తాంబూల కార్యక్రమం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో, కామేపల్లి మండలం పింజరమడుగు తండాకు చెందిన గుగులోత్ సక్రాం పద్మ ల కూతురు ఇందు విజయ్ ల వివాహం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ శుభకార్యాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్, అఖిలభారత మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ వధూవరులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ కు విచ్చేసిన యాదవులతో ఇష్టా గోష్టి గా మల్లిబాబు యాదవులమంతా ఐక్యంగా ఉంటే ఏమైనా సాధించుకోవ చ్చని, రుణాలు కూడా పొందవచ్చని, గతంలో కూడ రాజకీయంగాపదవులు ఐక్యం గా ఉండి సాధించుకున్నామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాలు వర్గాలకు అతీతంగా యాదవులు ఎక్కడ పోటీ చేసినప్పటికీ యాదవులు ఐక్యంగా సహకరించి గెలిపించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మారబోయిన వీరప్రసాద్, నాగరాజు, వెంకన్న, రమేష్ ఉపేందర్ శ్రీను, ఎనిక రవీందర్, బాదావత్ నాగరాజు భూక్య నాగేంద్రబాబు, పాడిబండ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.






### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## యూరియా బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించాలి..

**ఇల్లందు టౌన్, జూలై 27, ప్రభాతవార్త:**



రైతన్నకి సరిపడా యూరియా అందకుండా కొంతమంది బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని, ప్రభుత్వం దానిని నియంత్రించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామటెంకి అశోక్, ఎట్టి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో వారు మాట్లాడారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించి అడ్డదారిన డబ్బులు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు కుమ్మక్కై ఈ విధమైన దోపిడీకి పాల్పడుతూ రైతులను నిండా ఉంచుతున్నారని ఆరోపించారు. ఎక్కడ కొరత లేదని చెబుతున్న ప్రభుత్వం మరెందుకు రైతులకు యూరియా అందరం లేదని ప్రశ్నించారు. సింగిల్ విండో సొసైటీలకు నిధులు లేకపోవడంతో యూరియా, డిఎపి వంటి ఎరువులను తెప్పించుకోలేకపోతున్నారన్నారు. మరోవైపు వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం మూలంగా సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. కేంద్రం నుండి 12 లక్షల టన్నుల యూరియా వస్తున్నా కొరత ఎందుకు ఉందో అర్థం కావడం లేదన్నారు. అదేగాక ప్రైవేట్ డీలర్లు, సొసైటీలు యూరియా కృత్రిమ కొరతను సృష్టించి రైతుల అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. బహిరంగ మార్కెట్లో యూరియా ధర రూ.266లు ఉండగా ప్రవేట్ డీలర్లు ఏకంగా 150 రూపాయలు పెంచి రూ.400 ల వరకు అమ్ముతున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే పెట్టుబడుల పేరుతో ఆదివాసీల వద్ద అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. యూరియా కావాలంటే జింక్ లేదా ఇతర మిశ్రమ ఎరువులు కొనాలని, పట్టాదారు పాస్ పుస్తకాలు ఉంటేనే ఎరువులు ఇస్తామని ఇలా అనేక లింకులు పెడుతున్నారన్నారు. ఐదు టన్నుల యూరియా కావాలంటే పది టన్నుల 2020, 316 వంటి ఉత్పత్తులను కొనాలని షరతులు పెడుతున్నారన్నారు. కొంతమంది సొసైటీ నిర్వాహకులు ప్రైవేట్ డీలర్లకు సహకరిస్తూ యూరియా అమ్ముకునేందుకు రాత్రి సమయాల్లో యూరియాను అక్రమంగా తరలిస్తున్నారు. దానిని ఎక్కువ ధరకు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారని ఆరోపించారు. నానో యూరియా బాటిల్ తీసుకుంటేనే యూరియా ఇస్తామని బలవంతపు లింకులు పెడుతున్నారన్నారు. దీంతో ఒక్క యూరియా బస్తాకే రూ.600లు పైగా రైతులు ఖర్చు చేయాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలకుండా చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు.

## ఫర్నిచర్ ట్రైనింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి..

**ఇల్లందు అర్బన్, జూలై 27, ప్రభాతవార్త:**

హైదరాబాద్ లోని నేషనల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో జిల్లా ఆదివాసీ యువత కోసం జరగనున్న ఫర్నిచర్ ప్రొడక్టింగ్ అసిస్టెంట్ ట్రైనింగ్ ను జిల్లా యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ. పాటిల్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. గిరిజన ప్రాంతమైన జిల్లాలో టింబర్ మెటీరియల్ అత్యధికంగా ఉన్నందున, నేషనల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారితో మాట్లాడి జిల్లా నుండి పదిమంది పురుషులను పంపించడం జరుగుతుందన్నారు. కోర్సుకు ఒక్కరికి రూ. 5వేలను జిల్లా యంత్రాంగమే చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా 3నెలల పాటు నెలకు రూ.5వేల హాస్టల్ ఫీజును అభ్యర్థులే భరించాల్సి ఉంటుందన్నారు. శిక్షణ పూర్తి చేసిన అనంతరం తప్పనిసరిగా హైదరాబాదులో ఉపాధి దొరుకుతుందన్నారు. అప్రెంటిస్ సమయంలో రూ.15వేల వరకు స్టైఫెండ్ ఇస్తారని పేర్కొన్నారు. 10 వ తరగతి పాసై 30 ఏళ్ల లోపు ఎస్టి యువకులు ఈ నెల 29న కలెక్టరేట్ లో ఇన్స్టిట్యూట్ వారిచే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసక్తిగల యువకులు ఈ అవగాహనా కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ట్రైనింగ్ పూర్తయిన అనంతరం సర్టిఫికెట్ తీసుకొని రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైశ్య రాజకీయ రణభేరి జయప్రదం చేయాలి

**దమ్మపేట, జ్యూలై 27 ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లో ఆగస్టు 3వ తేదీన జరగబోయే ఆర్యవైశ్య రాజకీయ రణభేరి మహాగర్జన సభను జయప్రదం చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ కన్వీనర్ బిక్కుమళ్ళ సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రం దమ్మపేట వాసవి భవన్‌లో రణభేరి పోస్టర్‌లను ఆవిష్కరించారు. పలువురికి ఆహ్వానపత్రికలను అందజేసి మహాగర్జనకు మండలం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు దారా ప్రసాద్, సెక్రటరీ వెంకటేశ్వరరావు, ట్రెజరర్ సాయిరామ్, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్



కోఆర్డినేటర్ దారా మల్లిఖార్జునరావు కన్వీనర్ సుధాకర్, లక్ష్మినారాయణ, వినోద్, పోసి, ప్రదీప్, చక్రధర్‌రావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోతురాజుల ప్రతిష్ట

**దమ్మపేట రూరల్ జూలై 27 ప్రభాతవార్త :**

స్థానిక మండల కేంద్రంలో జయలక్ష్మి థియేటర్ దగ్గర గల శ్రీ చీమగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శ్రావణ ఆదివారం సందర్భంగా దమ్మపేట గ్రామనికి చెందిన కాపు సంఘం, అపార్ట్మెంట్ వాసులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మేళా తాళాలతో పోతురాజుల ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.



## మూడు నెలల ఫర్నిచర్ తయారీపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం...

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, జూలై 27 – ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్‌నేషనల్ స్కిల్స్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఎస్‌టీఐ) అంబర్‌పేట్, హైదరాబాద్‌లో ఇచ్చే ఈ శిక్షణకు కనీసం పదో తరగతి పాస్ అయి, వయస్సు 30 సంవత్సరాల లోపు ఉన్న, కార్పెంటర్ పనిలో కొంత అనుభవం, ఆసక్తి ఉన్న పురుషులు జూలై 29వ తేదీ ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో కోర్సు సంబంధిత పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి.




పాటిల్ తెలిపారు. అదే రోజున ప్రీ స్క్రీనింగ్ నిర్వహించబడుతుందని, మన జిల్లాకు చెందిన 10 మంది సభ్యులతో మొదటి బ్యాచ్ ఎంపిక చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మూడు నెలల పాటు స్వంత ఖర్చుతో ఉండి శిక్షణ పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థులు మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. రూ. 5000 రిజిస్ట్రేషన్ ఫీజు జిల్లా యంత్రాంగం తరఫున చెల్లించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## గాయపడిన దూడకు సపరియలు చేసిన రుద్రంపూర్ వాసులు

**రుద్రంపూర్, జూలై 27 – ప్రభాతవార్త:**

శనివారం సాయంత్రం సుమారుగా నాలుగు గంటల 40 నిమిషాలకు పెనగడప నుండి కొత్తగూడెం వెళ్తున్న ట్రాలీ నుండి ఆరు సంవత్సరాల దూడ ట్రాలీ పైనుంచి దూకడం వల్ల దాని కాలు విరిగింది. దీనిని కొందరు వ్యక్తులు అమ్మగా వేరొకతను కొనుగోలు చేసుకుని దానిని అభము శుభము తెలియని నోరులేని మూగ జీవి ఐదు సంవత్సరాల లేక దూడను కటిక వారికి అమ్మారు. అతివేగంగా వెళుతున్న ట్రాలీ నుండి అది దూకడం జరిగింది. దానిని గమనించిన మథర్ థెరిస్సా సేవా సంస్థ అధ్యక్షుడు గూడెల్లి యాకయ్య అటుగా వెళుతున్న వారిని సహాయం పట్టమని అర్జించగా అందరూ ఆయనకు సహకరించారు. గ్రామపంచాయతీకి చెందిన రమేష్, సిహెచ్ నవీన్ సహకరించగా దానిని మా ఆధీనంలో ఉంచుకోవడం జరిగింది. దీనిపై టూ టౌన్ సిఐకి సమాచారం అందజేయడం జరిగింది



వారు వెంటనే వచ్చి అమ్మిన వారెవరు కొన్నవారెవరు ఎటు నుంచి ఎటు వెళ్తుంది వాకప్ చేసి వారిని మాత్రం తీసుకెళ్లడం జరిగింది. ఆ దూడ మాత్రం ప్రస్తుతం తమ ఆదినంలోనే శ్రీ సీతారామ దేవాలయ కళ్యాణ మండపంలో ప్రస్తుతానికి సురక్షితంగా ఉంది దాని ప్రాణాలు కాపాడడానికి సహకారం అందజేసిన ట్రాలీ డ్రైవర్లు, గ్రామపంచాయతీ వర్కర్లకు యాకయ్య ధన్యవాదములు తెలిపారు.

## నిండుకుండలా చెరువులు కుంటలు

**- అలుగులు పోస్తున్న ప్రధాన చెరువులు**

**- ఎడతెరపిలేని వర్షాలతో మెట్ట పంటలకు తీవ్ర నష్టం**



**కారేపల్లి, జూలై 27 ప్రభాతవార్త :**



సింగరేణి మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండుకుండలా మారాయి. వారం రోజుల క్రితం వరకు నీరు లేకుండా ఉన్న చెరువులు కుంటలు నేడు జలకలను సంతరించుకున్నాయి. మాదారం పేరుపల్లి కారేపల్లి సీతారాంపురం గాదపాడు ప్రధాన చెరువులు అలుగులు పోస్తున్నాయి. వరి నార్లు ఆలస్యంగా పోయడంతో ప్రస్తుతం రైతులు దుక్కులు దున్నుతూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. కురిసిన కుండపోత వర్షానికి రైతులు సాగుచేసిన మెట్టపంటలకు తీ వ్ర నష్టం వాటిల్లింది ఎడతెరిపి లేకుండా నాలుగు గంటలకు పైగా కురుస్తున్న వర్షాలతో భారీగా పత్తి, పెసర మిర్చి, నువ్వు చేలల్లో వర్షం ధాటికి పడిపోయాయి కలుపు దీనికి తోడు వేసిన వంటలు సైతం వరద తీవ్రతకు కొట్టుకుని పోయాయి. సింగరేణి మండలంలో ఈ వ్యవసాయ సీజన్లో పత్తి 18వేలు, పెసర 3వేలు, నువ్వ 1500 ఎకరాల్లో సాగుచేసినట్లుగా వ్యవసాయశాఖ సిబ్బంది తెలుపుతున్నారు. కొన్ని చేలల్లో వర్షపు నీరు నిలిచి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సింగరేణి మండలంలో పత్తి సాగు చేసిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత ఏడాది మిర్చి వంట సాగుచేసి వేలాదిరూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు దిగుబడులు రాక పెట్టన పెట్టుబడులు రాక ఆర్థికంగా తీవ్ర నష్టాల పాలయ్యారు. కాగా ప్రస్తుత వ్యవసాయ సీజన్ల మండలంలో అనేక ప్రాంతాలలో రైతులు మిర్చి పంట సాగు విస్తీర్ణం తగ్గించి పత్తిమొక్కజొన్న వంటలపై దృష్టి సారించారు. అయితే ఇటీవల గత 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో ఇబ్బంది పడ్డ రైతాంగం ఒకేసారి కుండపోత వర్షం కొడవడంతో సాగుచేసిన పంట చేలు పడిపోయి నష్టాన్ని మిగిల్చాయి గత కొద్దిరోజులుగా మిర్చి తోటలు వేస్తున్న రైతుల పరిస్థితి దారుణంగా మారింది మండలంలోని పేరుపల్లితోపాటు పలు ప్రాంతాలలో ముందుగాపత్తి సాగుచేసిన రైతులకు ఈ భారీ వర్షం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది .




## బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**- యువతతోనే రాజకీయ భవిష్యత్**

**- సిపిఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు**

**అశ్వారావుపేట రూరల్, జూలై 27 ప్రభాతవార్త:**



కేంద్రంలో అధికారాన్ని చెలాయిస్తున్న బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రం అశ్వారావుపేటలో సిపిఐ కొత్తగూడెం జిల్లా 3వ మహా సభలు రెండో రోజు ఉత్తేజపూరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చి హిందుత్వ ఎజెండాను దేశప్రజలపై బలంగా రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య లౌకిక వ్యవస్థను కాపాడుకునేందుకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే శక్తులను లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో బిజేపి పనిచేస్తోందని, మేధావులు, కవులు, కళాకారులపై కూడా కత్తికడుతున్నారు. ఈ క్రమంలో కమ్యూనిస్టులపై పగపట్టి అనిచి వేయాలనే కుట్రలు చేస్తున్నారని చెప్పారు. బిజేపి వల్ల కమ్యూనిస్టులకు కూడా ప్రమాదం పొంచి ఉందని, అయినప్పటికీ దేనికీ భయపడకుండా అమరుల స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ద్వారా ప్రతీ ఎకరాకు నీరందించాలన్నారు. సమాజ మార్పు యువత వల్లే సాధ్యమని, నేటి యువత రేపటి రాజకీయ భవిష్యత్తుకు ఎంతైనా అవసరం అని అన్నారు. అనంతరం జిల్లా నూతన కౌన్సిల్ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా జిల్లా కార్యదర్శిగా మరలా కామ్రేడ్ ఎస్కె షాబీర్ భాషాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ మండల కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులు చర్చల్లో పాల్గొనగా తీర్మాణాలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బలోజు అయోధ్య, ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరావు, మున్నా లక్ష్మీ కుమారి, సయ్యద్ సలీం, ఎండి మునీర్, దారయ్య, కే సారయ్య, గన్నెని రామకృష్ణ, నూకవరపు విజయ్ కాంత్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

**దమ్మపేట, జ్యూలై 27 ప్రభాతవార్త:**

ఆర్యవైశ్య నిరుపేద విద్యార్థినికి చదువునిమిత్తం ఆదివారం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. పసుమర్తి లక్ష్మణస్వామి జ్ఞాపకార్థం వారి కుమారులు విద్యార్థినికి చదువు నిమిత్తం కొంత నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు.



# తల్లాడలో వేగంగా పారిశుద్ధ్య పనులు

**తల్లాడ, జులై 27, ప్రభాతవార్త :**



తల్లాడ మండలంలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్య పనులు వేగం పుంజుకున్నాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పాటు తల్లాడలో ఓ మహిళ జ్వరంతో చనిపోయిన సంఘటనతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశాల మేరకు ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు ఆదివారం సైతం గ్రామాల్లో క్లోరినేషన్, బ్లీచింగ్, డ్రైన్లలో పూడిక తీత పనులకు శ్రీకారం చుట్టారు. తల్లాడలో కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు సిబ్బందితో పారిశుద్ధ్య కార్యక్రమాలను వేగవంతం చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్, ఎంపిడిఓ సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలను వెంట బెట్టుకుని జ్వర బాధితుల కోసం సర్వే చేపట్టారు. మురికి గుంట కనిపిస్తే వెంటనే బ్లీచింగ్ చల్లించే కార్యక్రమంలో తల్లాడ సిబ్బంది అగ్రభాగంలో ఉన్నారు. కొన్ని గ్రామపంచాయితీల్లో నిధుల్లేక బ్లీచింగ్ కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందని కొందరు పంచాయితీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశానికి అధిక సంఖ్యలో తరలి వెళ్లాలి

**తల్లాడ, జులై 27, ప్రభాతవార్త**



ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశానికి. ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో హైదరాబాద్ తరలి వెళ్లాలని లంబాడి హక్కుల పోరాట సమితి. ఖమ్మం జిల్లా అధ్యక్షులు, బోర్ బంజారా జాతీయ అవార్డు గ్రహీత ధర్మసోత్ దశరథ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం తల్లాడ మండలం రంగం బంజర్ గ్రామంలో తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన, కులగణనలో ఎస్టీ లంబాడి జనాభాను బహిర్గతం చెయ్యాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాడ మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్, కల్లూరు మండల అధ్యక్షులు బానోతు నందు, బానోతు కృష్ణ నాయక్, బానోత్ సైదా నాయక్ అజ్మీర, లింగా నాయక్, వాంకుడోత్ నాగరాజు నాయక్, చంద్రు నాయక్, తులసి నాయక్, రామకృష్ణ, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాతృ వందనం పుస్తకాన్ని ఆవిష్కరించిన దయానంద్

***తల్లాడ, జులై 27, ప్రభాతవార్త***



దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలతల స్మారకార్థం కుమారులు జక్కంపూడి కిషోర్, రాము తయారు చేసిన మాతృ వందనం పుస్తకాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి లేని లోటును పూడ్చుటం కోసం మాతృ దేవోభవ, పితృ దేవోభవ పేరుతో పుస్తకాన్ని ఆవిష్కరించే అవకాశం తనకు దక్కినందుకు గర్వపడుతున్నానని కొనియాడారు. తనకు జక్కంపూడి వ్యక్తిగతంగా పరిచయమై, అసెంబ్లి ఎన్నికల్లో తనకు పూర్తి అండదండలందించడంతో తాము ఈ స్థాయిలో ఉన్నామని, నియోజకవర్గంలో మొదటిసారిగా గెలుస్తున్నారని చెప్పిన ఏకైక వ్యక్తి జక్కంపూడి నని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దిరిశాల వెంకట్రామయ్య, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, అడపా అనిల్ చౌదరి, జక్కంపూడి కిషోర్, దీవెల కృష్ణయ్య, సామినేని రామప్పారావు, దీవెల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి..

## - డిపివో రాంబాబు

**కొణిజర్ల జూలై 27ప్రభాతవార్త :**



గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు వారికి అవగాహన, పటిష్ట చర్యలు తీసుకోవాలని డివిజనల్ పంచాయతీ అధికారి టి రాంబాబు అన్నారు. ఆదివారం కొణిజర్ల మండల కేంద్రంలో గల ఎస్సి కాలనీలో డివిజనల్ పంచాయతీ అధికారి టి రాంబాబు, స్థానిక ఇంచార్జి ఎంపీడీఓ ఉపేంద్రయ్య, పీహెచ్సి వైద్యురాలు శారద, ఇతర సిబ్బందితో కలిసి వ్యాధులు, పారిశుధ్యంపై ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించడంతో పాటు పరిసర ప్రాంతాలలో పారిశుధ్యం తదితర సమస్యలపై సత్వరమే దృష్టి సారించి, డ్రైనేజీల్లో సిల్ట్ తీసి శుభ్రపరిచేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా డీపీవో పట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా అధిక వర్షాలు పడుతుండడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు అవగాహనా జాగ్రత్తలు కలిగి ఉండాలని, మీమీ పరిధి అవాసాలలో వాడి పడేసిన నిరుపయోగ వస్తువులు చెత్తకుండీలు, కాళీ రిఫ్రీజీరేటర్, కుండలు, డబ్బాలు, టైర్లు తదితర వాటిలో వర్షపు నీళ్ల నిలబడి దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, తదితరులు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వాటిని కాల్చడం లేదా నీళ్ల నిలబడకుండా చూసుకోవాలని, అధికారులు గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవడమే కాక ప్రతీ వారం డ్రైడే కార్యమాన్ని పటిష్టంగా నిర్వహించాలని, వైద్యులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి తగిన అవగాహన, ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ, సూపర్డెంట్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా

## - యూరియా నిల్వలను పరిశీలించిన ఏఓ బి.తారా దేవి, ఎస్సై బి.సాయి కుమార్

**కామేపల్లి, జూలై 27 ప్రభాతవార్త :**






కామేపల్లి సొసైటీ పరిధిలోని గోడౌన్లలో నిలువ ఉన్న ఎరువులను మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి, ఎస్సై బి.సాయికు మార్ పరిశీలించారు .యూరియా అందుబాటులో ఉందని, ఎటువంటి కొరత లేద ని ఈ సందర్భంగా వారు పేర్కొ న్నారు. రైతులు అందుబాటు లో ఉన్న యూరియాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో గాదె నాగయ్య, ఏఈఓ బి.జగదీశ్వర్ రైతులు అజ్మీర పాపియ తదితరులు పాల్గొ న్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# సంక్షేమానికి కట్టుబడిన రేవంత్ ప్రభుత్వం

## - ఎమ్మెల్యే రాగమయి దయానంద్ వెల్లడి

**తల్లాడ, జులై 27, ప్రభాతవార్త :**



పదేళ్ళ బీఆర్ఎస్ అంధకారంలో నుండి రాష్ట్రం ఇప్పుడిప్పుడే రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ బాట ద్వారా వెలుగులోకి వస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధిలోని వెంకటగిరి గ్రామంలో రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించే అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ లాభాల్లో ఉన్న తెలంగాణ పదేళ్ళలో అంధకారంలోకి నెట్టబడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో అభివృద్ధిలో అడుగులు వేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసేందుకు జిల్లాలోని మంత్రుల నాయకత్వంలో అభివృద్ధి పనులకు ప్రణాళిక సిద్ధమవుతున్నాయన్నారు. భవన నిర్మాణ పనులు త్వరిగగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కిషోర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, జక్కంపూడి కిషోర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళ నేత పగడాల మంజుల జన్మదిన వేడుకలు

**కారేపల్లి జూలై 27 ప్రభాతవార్త :**



రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీపీ పగడాల మంజుల జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన కారేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ లో మమేకమై పార్టీ ఉన్నతకి పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలుగా గుర్తింపు తెచ్చుకున్న పగడాల సేవలను నేతలు కొనియాడుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇలాంటి మరిన్ని జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం కార్యకర్తలకు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు బ్రెడ్ పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెదపోయిన ఉమాశంకర్ పోల గాని శ్రీనివాసరావు అడ్డగోడ ఐలయ్య ఈసాల ఛాయాదేవి వెంకటేశ్వర్లు కడియాల సుధాకర్ బోడ రవి మర్స కట్ల రోశయ్య ఎండి హనీఫ్ మజీద్ ఖాన్ స ట్టు వీరభద్రం హేమలత బాలాజీ నాయక్ చాగంటి వెంకటేశ్వర్లు కొర్లకుంట అనిల్ రాంబాబు రమేష్ అనసూయ అప్పారావు ఆదర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రత్యేక కార్యక్రమాలు

<u>*కల్లూరు, జూలై 27, ప్రభాతవార్త:*</u>

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో పారిశుద్ధ్య, ఆరోగ్య వైద్య శిబిరాలు, ఇంటింటి జ్వరసర్వే, కార్యక్రమాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆదివారం నారాయణపురం, ఎర్ర బంజర, చెన్నూరు తదితర గ్రామాలలో డి ఎల్ పి ఓ సత్యనారాయణ వైద్యులు నవ్య కాంత్, తబ శుమ్ ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ రంజిత్ కుమార్, లు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి పర్యవేక్షిస్తున్నారు. ప్రతిరోజు బృందాల వారిగా విడిపోయి గ్రామాలలో ఇంటింటి జ్వర సర్వే ఫాగింగ్ పారిశుద్ధం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలను గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ



కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాలలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డి ఎల్ పి ఓ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొంటున్నారు.

# జర్నలిస్ట్ ఖాదర్ బాబా మాతృమూర్తి మృతి...

**- సంతాపం తెలిపిన మంత్రులు తుమ్మల,**

**పొంగులేటి, ఎమ్మెల్యే, సత్తుపల్లి ప్రెస్ క్లబ్..**

<u>*సత్తుపల్లి జులై 27 ప్రభాతవార్త :*</u>



సత్తుపల్లి పట్టణంలోని రాజీవ్ నగర్ చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎస్కె ఖాదర్ బాబా, మాతృమూర్తి షేక్ వాలియన్ బి(90) ఆదివారం మృతిచెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉంటున్న ఆమె ఈరోజు మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు సంతానం.

సంతాపం తెలిపిన మంత్రులు... సీనియర్ జర్నలిస్ట్ ఖాదర్ బాబా మాతృమూర్తి షేక్ వాలియన్ బి మృతి చెందిన వార్త తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లు ఆదివారం చరవాణి ద్వారా ఖాదర్ బాబాను పరామర్శించి సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు రాజీవ్ నగర్ లోని ఖాదర్ బాబా స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి ఖాదర్ బాబా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మాజీ మంత్రులు జలగం ప్రసాదరావు, సంబాని చంద్రశేఖర్లు చరవాణి ద్వారా ఖాదర్ ను పరామర్శించి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ జర్నలిస్ట్ ఖాదర్ బాబా మాతృమూర్తి వాలియన్ బి మృతి చెందారని వార్త తెలుసుకున్న టి యు డబ్ల్యూ జే( ఐ జేయు ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, విరహతళి, కే రామనారాయణ లు



సంతాపం వ్యక్తం చేశారు. సత్తుపల్లి ప్రెస్ క్లబ్ టి యు డబ్ల్యూజె (ఐ జె యు) తీవ్ర సంతాపం తెలిపింది. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు,బివి రామారావు, చక్రపు త్రిమూర్తులు, డివిజన్ ప్రింట్ మీడియా అధ్యక్షులు నిమ్మగడ్డ శ్రీకాంతు, డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కే సతీష్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ సైఫుద్దీన్, కె గురవయ్య, ఐ శ్రీనివాసరావు, బట్ట శీను, ఆర్ రామకృష్ణ తదితర జర్నలిస్టుల సంతాపం తెలిపి ఖాదర్ బాబా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపినమాజీ మున్సిపల్ చైర్మన్.. సీనియర్ జర్నలిస్టు ఖాదర్ బాబా మాతృమూర్తి మృతి చెందారని తెలియగానే రాజీవ్ నగర్ లోని ఆయన స్వగృహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్స్ షేక్ చాంద్ పాషా, అద్దంకి అనిల్, క్యాంప్ ఇన్చార్జి ఆర్ కృష్ణ ఉన్నారు.



# మున్సిపల్ అధికారులారా ఊర్లో..! ఉన్నారా.. లేరా..?

**- బస్తీలలో ఉన్న మున్సిపల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.**

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్**

<u>*కొత్తగూడెం టౌన్, జూలై 27 - ప్రభాతవార్త:*</u>

కొత్తగూడెం పట్టణ పరిధిలో ఉన్నటువంటి బస్తీలలో సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో సిపిఎం బృందానికి ప్రజానీకం, నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. ప్రధానంగా బస్తీలో ఉన్న డ్రైనేజీలు నెలల తరబడి శుభ్రం చేయట్లేరని ,చెట్లు, చెత్తాచెదారంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, బస్తీలలోకి చెత్త ఎత్తే బండ్లు కూడా రావడం లేదని, కిన్నెరసాన్ని మంచినీరు పైపులు పగిలిపోయాయని వాటిని మరమ్మత్తులు చేసే వారు రావడంలేదని, తదిత తదితర సమస్యలను సిపిఎం నాయకత్వానికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో మున్సిపాలిటి గా మొనటి వరకు ఉందని , ఇప్పుడు కార్పొరేషన్ ఏర్పాటు అయిందని,అభివృద్ధి కోసమే కృషి చేస్తున్నామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ,ప్రజా ప్రతినిధులు వారి మాటలన్నీ నీటి మూటలుగా ఉన్నాయని విమర్శించారు నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అధికారులు, సంబంధిత సిబ్బంది పరిష్కరించడం లేదని ఆయన



విమర్శించారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డ్రైనేజీ చెట్లు శుభ్రం చేసి , రోజువారి పేరుకుపోతున్న చెత్తను ఏరోజుకారోజు తీసివేసే ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులని డిమాండ్ చేశారు. వర్షకాలంలో ప్రజలకు ఆరోగ్య సమస్యలు తీవ్రతరం అవుతాయని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అధికారం ఉంటేనే ప్రజల వద్దకు వెళ్తున్నారనీ, అధికారం లేకుంటే ప్రజలను విస్మరించి వారి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారన్నారు. పార్టీ ల పేరు చెప్పుకుని నాయకులను ప్రజలు గమనిస్తూనే ఉండాలని ఆయన అన్నారు . ఎన్నికలప్పుడే వచ్చి వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని ,గెలిచినాక ప్రజలకు ముందు వచ్చే పార్టీలను ,ప్రజాప్రతినిధులను బుద్ధి చెప్పాలని ప్రజలకు హిత బోధన చేసారు. బస్తిలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు . స్థానిక మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ పర్యటనలో సిపిఎం సీనియర్ నాయకులు ఎన్ఎస్ రాజు ,సిపిఎం శాఖ కార్యదర్శి గూగులోత్ సక్రాం, గిరి, విజయమోహన్ ,అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.




# ఏఐటీయూసీ పోరాట ఫలితమే వేతనాలు విడుదల

<u>*కల్లూరు, జూలై 27, ప్రభాతవార్త:*</u>




ఆసుపత్రి కార్మికులకు పెండింగ్ వేతనాలు ఏఐటీయూసీ పోరాట ఫలితమేనని విడుదల అయ్యాయని జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు అన్నారు. కల్లూరు లో ఆదివారం జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులు క్రితం రోజువారి విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేయడంతో ప్రభుత్వం దృష్టికి తెచ్చిన ఏఐటియుసి పోరాట ఫలితంగా వేతనాలు విడుదల అయ్యాయని వేము రాంబాబు పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి, ఆసుపత్రిలలో పరిధిలో ఉన్న కార్మికులకు వేతనాలు విడుదలయ్యాయి దీనివలన కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకుంటూ ఏఐటియుసి నాయకులకు కార్మికులు ధన్యవాదములు తెలిపారు. రాబోయే రోజుల్లో కనీస వేతనం చట్టం అమలుకు ఉద్యమాలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తడికమళ్ళ యోబు, దామాల దయాకర్ రావు లతోపాటు కార్మికులు ప్రమోదు, వంశీ ,సత్యవతి, నాగమణి, రమాదేవి, మేరీ సరోజిని, లక్ష్మీ ప్రసన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి పరామర్శ

<u>*కల్లూరు, జూలై 27, ప్రభాతవార్త:*</u>



కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామస్తులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొంగులేటి అభిమాని కె. వేలాద్రిను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వేలాద్రి అన్న నేనున్నాను. మీరు భయపడకండి.. అని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన మంత్రి పొంగులేటి

<u>*కల్లూరు, జూలై 27, ప్రభాతవార్త*</u>



కల్లూరు మండల పరిధిలోని మంత్రి పొంగులేటి స్వగ్రామం నారాయణపురంలో పంట పొలాలను పరిశీలించారు. సొంత పొలాలతోపాటు పరిసర ప్రాంతాలలో పంట పొలాల సాగు విధానం తెలుసుకుంటూ రైతులతో మాట్లాడి వివరాలను అడుగుతున్నారు. ఎన్ని పనులున్నా బిజీగా ఉన్నా కూడా తమ స్వగ్రామంలో ఉన్న తమకు చెందిన పంట పొలాలలో వరి పంటతోపాటు తదితర పంటలు సాగు అవుతున్న విధానాన్ని పరిశీలించారు. విషయం తెలుసుకున్న ప్రజలు అక్కడకు చేరుకొని వారితో మాటామంతి మాట్లాడుకున్నారు. సుమారు ఒక గంట పాటు గ్రామంలో పంట పొలాలను కలియ తిరిగారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. చంద్రుపట్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఉన్న మాజీ ఎంపీటీసీ కుక్క నాగమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# బాధితులకు అండగా మంత్రి పొంగులేటి

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం**

**- ఆత్మ కమిటీ చైర్మన్ చావాతో కలిసి పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం**



తిరుమలాయపాలెం, జూలై 27(ప్రభాతవార్త):

పాలేరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణి, పాపాయిగూడెం, పిండిప్రోలు, కేశవాపురం, తెట్టలపాడు, ధమ్మాయిగూడెం, పాతర్లపాడు, పడమటి తండా,చంద్రుతండా, మేడిదపల్లి, బచ్చోడు, జూపెడ, కాకరవాయి గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి నివాసాలను ఆదివారం సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఏ ఒక్కరూ అధైర్య పడొద్దని శ్రీనన్న అండగా ఉంటారని బాధితులకు భరోసా కల్పించారు.పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి పది వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పాలేరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం,గ్రామాల అభివృద్ధి రెండు కళ్లుగా మంత్రి పొంగులేటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.ప్రజల కష్టకాలంలో బాధితులకు అండగా నిలవడంలో మంత్రి పొంగులేటికి సాటి ఎవరు లేరని శ్రీనివాస రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్ నాయక్, కొప్పుల అశోక్,మాజీ ఎంపీటీసీలు గుగ్గిళ్ల అంబేద్కర్, గోళ్ల రేణుక లింగయ్య,,నాయకులు ఉన్నం రాజశేఖర్, చీమ లక్ష్మయ్య, జడల నగేష్, యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత, కృష్ణాష్టమి ఊరేగింపు విశిష్టత పై ప్రచారం



తిరుమలాయపాలెం, జూలై 27 (ప్రభాతవార్త):

త్రైతసిద్ధాంత ప్రబోధసేవాసమితి ఇందూజ్ఞానవేదిక ఖమ్మం కమిటీ, గుండె పూడి కమిటీల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం లోని పిండి ప్రోలు గ్రామంలో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి మానవుడు తాను చేసిన కర్మ ప్రతిఫలాన్ని తప్పక అనుభవిస్తాడని, కర్మయోగం విశిష్టత గురించి తెలియజేసేది త్రైత సిద్ధాంత భగవద్గీత మాత్రమేనని ఖమ్మం హిందూ ధర్మ ప్రచార ప్రబోదసేవా సమితి తెలియజేసింది. ప్రబోద సేవాసమితికి చెందిన అనేక మంది పిండిప్రోలు గ్రామంలో ఆదివారం పర్యటిస్తూ త్రైత సిద్ధాంత భగవద్గీత గురించి ప్రచారం చేశారు. ఖమ్మం జిల్లా కమిటీకి చెందిన కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విషయాన్ని శాస్త్రీయంగా తెలుసుకోవడానికి భగవంతుడు అందించిన ఏకైక జ్ఞానమార్గం భగవద్గీతగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా భగవద్గీత జ్ఞానబోధ సంబంధిత పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ, గుండె పూడి కమిటీల అధ్యక్షులు, సభ్యులు సత్యం, కుమార్, విజయ, సుజాత, ఉమేష్, అరుణ్, ఉమేష్, సుజాత, సులోచన, శివ, ఉష, రోహిత, సాయి శంకర్, శైలజ, ఉపేంద్ర లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బాక్సింగ్ పోటీల్లో జిల్లాకు 8 పథకాలు...

**- కైవసం జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, జూలై 27 – ప్రభాతవార్త:

కొత్తగూడెం హైదరాబాద్ షేక్ పేట్ లో జరిగిన రాష్ట్ర సబ్ జూనియర్స్ బాక్సింగ్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు ఎనిమిది పతకాలు సాధించినట్టు జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్ తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ షేక్ పేట్ లో ఈ నెల 25 నుండి 27వరకు జరిగిన రాష్ట్ర బాక్సింగ్ సబ్ జూనియర్స్ బాలురు,బాలికల విభాగాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరుపున పాల్గొన్న క్రీడాకారులకు మూడు రజత,అయిదు కాంస్య పతకాలు సాధించారని తెలిపారు.పతకాలు సాదించిన వారిలో ఎ.ప్రవళిక,ఎం.హనిత్య శ్రీ,కె.అరుణ్ కృష్ణ రజత పతకాలు సాధించగా కె.శరణ్య,కె.అమృత వర్షిణి,ఓ.సెహర్ష్ మహంత్,వి.సాయి కిరణ్,ఆర్.గణేష్ లు కాంస్య పతకాలు సాధించరని వారికి కోచ్ లుగా జి.ఈశ్వర్,నేహ సింగ్ వ్యవహరించగా క్రీడాకారులతో పాటు జిల్లా బాక్సింగ్ అధ్యక్షులు ఉదయ్ బండారి,జిల్లా ఊపాధ్యక్షుడు ఎండీ.షమీ ఉద్దీన్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా,జిల్లా కార్యదర్శి వై. శివ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను బాక్సింగ్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్యా బండారి, జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి పరందమ రెడ్డిలు అభినందించారు.




# ఘనంగా కోనేరు జన్మదిన వేడుకలు...

కొత్తగూడెం, జూలై 27 – ప్రభాతవార్త:





"సత్యం స్వచ్ఛంద సంస్థ" ఆధ్వర్యంలో కోనేరు ట్రస్ట్ ఛైర్మన్, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచంద్రరావు(పెద్దబాబు) పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. కొత్తగూడెం క్లబ్ ఆవరణలో గల పొన్నెకంటి సంజీవరాజు స్వగృహ ప్రాంగణంలో కోనేరు పూర్ణచంద్రరావు కొబ్బరి మొక్క నాటడం జరిగినది,అనంతరం కేక్ కట్ చేసి,శాలువా కప్పి,పూల బొకే ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియపరచడం జరిగినదిఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు మాట్లాడుతూ కోనేరు పూర్ణచంద్రరావు నిబద్ధతతో, నిస్వార్థతతో, ఎంతో సహనంతో తండ్రి ఆశయాలను ముందుకు తీసుకువెళుతూ ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ కోనేరు అంటేనే ప్రజల మనిషని చాటు చెబుతూ అనేక సేవా కార్యక్రమాలలో కోనేరు ట్రస్ట్ ద్వారా ప్రజల అవసరాలకు అనుగుణంగా సహాయం చేస్తూ అనేకుల మన్ననలు పొందుతున్నారని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పలివెల సాంబశివరావు,కొత్తగూడెం క్లబ్ మేనేజర్ మల్సూర్,కె టి పి ఎస్ ఉద్యోగ సంఘం నాయకులు ఎం డి అమీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగుల రవిగౌడ్, కోనేరు అను బాబు,రావి రాంబాబు,ఓదెలు,అన్వర్,జెపి సైమన్,అజీమ్,గోపయ్య తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ మతోన్మాదంతో సెక్యులరిజానికి పెను ముప్పు

**- హిందుత్వవాదంతో బీజేపీ ఓట్ల రాజకీయం**

**- ప్రజా సమస్యలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- వర్గ పోరాటాలను ఉధృతం చేయాలి**

**- సిపియం కేంద్ర కమిటీ నాయకులు తమ్మినేని వీరభద్రం**

నేలకొండపల్లి, జూలై 27 ప్రభాతవార్త :




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలతో సెక్యులరిజానికి పెనుముప్పు సంభవించే ప్రమాదం ఉందని సిపియం జేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. బిజెపి ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టేందుకు సిపియం పార్టీ శ్రేణులు ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఆదివారం మూటాపురం గ్రామం నందు సిపియం పార్టీ పాలేరు డివిజన్ కమిటీ వర్క్ షాప్ డివిజన్ నాయకులు మల్లెల సన్మాతరావు అధ్యక్షతన జరిగింది. ఈ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం హిందుత్వ మతోన్మాద విధానాలతో ప్రజల మధ్య నిత్యం ఘర్షణలు సృష్టిస్తూ ఓట్ల రాజకీయం చేస్తుందని ఆయన విమర్శించారు. ప్రజలు రాజకీయంగా చైతన్యవంతం కాకుండా వారిని రాజకీయరహితులుగా ఉంచేందుకు రాజ్యాంగ వ్యవస్థలను సైతం పావులుగా వాడుకుంటుందని ఆయన అన్నారు. దేశం లోని బీసీల సంక్షేమాన్ని ఏనాడు పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ బిసి రిజర్వేషన్ల పేరుతో ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి అమలు కానీ హామీలతో స్థానిక ఎన్నికల పేరుతో హడావుడి చేస్తుందన్నారు. పేదలను ఇందిరమ్మ ఇండ్ల ఆశల పేరుతో భ్రమల్లో ముంచడమేనన్నారు. ప్రజలను సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకే రాష్ట్రంలో కాళేశ్వరం, బనకచర్ల సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు నీటి వాటాల పంపకాలు ఫోన్ టాపింగులు వంటి చర్చల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. రానున్న కాలంలో సిపియం పార్టీ శ్రేణులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను నిత్యం చైతన్యవంతం చేస్తూ పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ వర్క్ షాప్ లో సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పాలేరు డివిజన్ కమిటీ ఇన్చార్జి బండి రమేష్ ప్రసంగించారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్, బండి పద్మ, నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల కార్యదర్శులు కేవీ రామిరెడ్డి, తోటకూరి రాజశేఖర్, సుదర్శన్ రెడ్డి, కొమ్ము శ్రీను, డివిజన్ నాయకులు రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, గంగాధర్, శీలం గురుమూర్తి, దాసరి మహేందర్, అంగిరేకుల నరసయ్య, వేగినాటి మంగతాయారు, నంద్ర ప్రసాద్, పెరుమళ్ళపల్లి మోహన్ రావు, భూక్య కృష్ణ, నందిగామ కృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు, భూక్య నాగేశ్వరరావు, పెండ్యాల సుమతి,



ఇంటూరి అశోక్, ఏలూరి రంగారావు, రాధాకృష్ణ, ఏటుకూరి రామారావు, ప్రజానాట్యమండలి కళాకారులు దేగల వెంకటేశ్వరరావు, మల్లయ్య, గాదె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లుగా వ్యవహరిస్తున్న గోసంతతిపై చర్యలు తీసుకోండి

- బందెలు తెరవండి
- యజమానులను గుర్తించండి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :
వయస్సు మళ్లిన వాహనదారులపైన, నోపార్కింగ్ పేరుతో మరికొన్ని వాహనాలకు నిత్యం జరిమానాలు వేస్తూ ట్రాఫిక్ నిబంధనల పేరుతో పట్టణ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న పోలీస్‌శాఖ రహదారులపై స్పీడుబ్రేకర్లుగా వ్యవహరిస్తూ అడ్డదిడ్డంగా వాహన చోదకులకు ఇబ్బందులు కల్గిస్తున్న పశువుల మందలపై చర్యలు చేపట్టకపోవడంపై మణుగూరు పట్టణ ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన మూడేళ్లుగా పశువుల సంతతి భారీగా పెరిగి రోడ్లపైనే సేదతీరడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకొని వాహనదారులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. వీటితో పాటు రోడ్డుపై నిలబడి ఉన్నవారిపై పశువులు చేస్తున్న దాడుల మూలంగా ఆస్పత్రులపాలైన ప్రజల సంఖ్య కూడా రోజు రోజుకు పెరుగుతుంది. ప్రధానంగా గోవుల పూజ పేరుతో అత్యంత ప్రేమ వొలకబోస్తూ రోజుకోరకం నైవేద్యం పేరుతో మార్వాడీ సేట్లు తమ షాపుల ముందే గోసంతతి కడుపు నింపడంతో షాపులముందు తినడం రోడ్లపై పడుకోవడం సర్వసాదారణమవడంతో సాదారణ వేగంతో వెళ్లే వాహనదారులు కూడా వాటిని తప్పించబోయి ప్రాణాలను అరచేత పట్టుకొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటీవల కాలంలో పశువల సంతతి మూలంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకోగా వాటి నియంత్రణ దిశగా ప్రభుత్వశాఖల్లోని ఏఒక్కరు ప్రయత్నించకపోవడంతో రోజురోజుకు ఈ ప్రమాదాలకు పలువురు బలైపోతున్నారు. మున్సిపాలిటీలు, పంచాయతీల పరిధిలో గతంలో బందెలదొడ్ల నిర్వహణ జరిగేది పంట



పొలాల్లోకి అక్రమంగా ప్రవేశించి పంటలను నాశనం చేసే పశువులను రైతులు బందెలకు తరలించేవారు ఈ ప్రక్రియ గత కొంతకాలంగా పూర్తిగా నిలిచిపోయింది. పంటల సంరక్షణ కోసం రైతులు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్న నేపథ్యంలో బందెల అవసరం దాదాపు లేనట్లుగా భావించి వాటిని నిర్వహణ నిలిపివేశారు. ప్రస్తుతం రోడ్లపైకెక్కిన పశువులను నియంత్రించేందుకు బందెలదొడ్ల నిర్వాహణే శరణ్యంగా ప్రజలు భావిస్తున్నారు. సాదారణంగా పశువులకు యజమానులు ఉండడం అనేది పరిపాటి ప్రస్తుతం మణుగూరు రోడ్లపై సంచరిస్తున్న పశువులకు కూడా వాటి యజమానులు ఉన్నారు. ఎవరికివారే వాటి సంతతి పెంపుపై ఆరాతీసుకుంటున్నారే తప్ప వాటిని వారి వారి ఇండ్లకు తీసుకెళ్లే ప్రయత్నాలేమీ చేయడం లేదు. నచ్చినప్పుడు నచ్చిన సంతతిని పట్టుకెళ్లి అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. పశువుల యజమానులను గుర్తించి నోటీసులు ఇవ్వాల్సిన అధికారులెవ్వరూ ఆదిశగా ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రభుత్వం సహకరిస్తే స్వచ్ఛందంగా వాటిని బందెలకు తరలించడానికి తమవంతు కృషిచేస్తామని తదుపరిచర్యలు తీసుకునేందుకు అధికారులకు అవకాశం ఉంటుందని స్థానిక యువత ముందుకు వస్తుంది. బందెల నియమాల ప్రకారం నిర్థిష్టవ్యవధిలో సంబంధిత పశువుల యజమానులు తమ పశువులను గుర్తించి మున్సిపల్, పంచాయతీ నిర్వాహకులు విధించే జరిమానా చెల్లించి వాటిని తమ ఇండ్లకు తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. ఈ విధంగా నైనా ప్రతి పశువుకు సంబంధించిన యజమానిని పూర్తిస్థాయిలో గుర్తించే అవకాశముందని తద్వారా సంబంధిత యజమానికి పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ అధికారులు తగురీతిలో కౌన్సిలింగ్ ఇవ్వడంద్వారా తిరిగి అవి రోడ్లపై తిరుగాడకుండా కట్టడిచేసే అవకాశముందని పలువురు భావిస్తున్నారు. ఓ ప్రత్యేక నియమావళి రూపొందించి సంబంధిత యజమానులకు పశువులను అప్పగించడంతో పాటు ఉల్లంఘన జరిగితే కఠినచర్యలు తీసుకునే విధంగా వారి వద్ద నుంచి ఒప్పంద పత్రాలు కూడా తీసుకునే అవకాశం లేకపోలేదని స్థానికులు భావిస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ పెరిగిన పశువుల రద్దీ దృష్ట్యా పట్టణంలో జరుగుతున్న ప్రమాదాల నివారణకు ఓమార్గం దొరికేలా అధికారులు చొరవచూపాలని స్థానికులు కోరుతున్నారు.



# కేంద్రం రాష్ట్రానికి తగినంత యూరియా వెంటనే సరఫరా చేయాలి

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఆగస్టు నెల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రానికి అదనంగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలి
- కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కు లేఖ

కొత్తగూడెం, జూలై 27 – ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని రైతులకు యూరియా అందకపోవడం వల్ల తీవ్ర సంక్షోభం నెలకొనడంతో, కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో ఖరీఫ్ పంటల సాగు ఉధృతంగా సాగుతున్న నేపథ్యంలో, ఆగస్టు 2025 నెలలో యూరియా వినియోగం 3 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కు లేఖ రాసిన తుమ్మల నాగేశ్వరరావు గారు, రాష్ట్రానికి అదనంగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించాలన్నారు. ఇప్పటికే



జూన్, జూలై నెలల్లో యూరియా సరఫరా తక్కువగా ఉండటంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని లేఖలో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 1.16 కోట్ల ఎకరాల పంటలలో ముఖ్యంగా వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం వద్ద 1.45 లక్షల మెట్రిక్ టన్నుల మాత్రమే మిగిలి ఉండగా, ఏప్రిల్ నుండి జూలై 2025 మధ్య కాలంలో 2.37 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు నమోదైనట్టు తెలిపారు. ఈ లోటు వల్ల సాగు ప్రక్రియకు అంతరాయమయి పంట దిగుబడి నాణ్యతపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని, అవసరమైన యూరియాను సమయానికి సరఫరా చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ఇప్పటివరకు అందించిన సహాయానికి కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతులకు మద్దతుగా మరింత సహకారం అందించాలని లేఖలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మిర్చి సీజన్ నాటికి మార్కెట్ ను అందుబాటులోకి తేవాలి

-మార్కెట్ శాఖ రాష్ట్ర సంచాలకులు సురేంద్రమోహన్

ప్రభాతవార్త /ఖమ్మం :
వచ్చే మిర్చి సీజన్ నాటికి 150 కోట్ల రూపాయలతో కొత్తగా నిర్మిస్తున్న నూతన మిర్చి మార్కెట్ ను రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు సురేంద్ర మోహన్ ఆదేశించారు. ఆదివారం ఆయన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లోని నూతనంగా నిర్మిస్తున్న మిర్చి మార్కెట్ షెడ్ల నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లగర్ల హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్



మార్కెట్ కార్యదర్శి , ప్రవీణ్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అత్యాధునికమైన సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి విశాలమైన షెడ్లతోపాటు మార్కెట్కు వచ్చిన మిర్చి వర్షాలకు తడిసిపోకుండా ఉండేలా సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. నిర్మాణ పనులను సమీక్షించి పలు సూచనలు చేశారు . కార్యక్రమములో మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యులు షేక్ లతీఫ్ , డిఎంఒ ఖమ్మం, యం డి అలీం , మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తాడేపల్లి కిరణ్ , రెంటాల ప్రసాద్ , మార్కెట్ కమిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో జీసీసీ చైర్మన్ తిరుపతి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి దర్శించు కున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభ వద్ద నమస్కరించుకుని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాయాలను సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకులు ఆయనకు లక్ష్మీకాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం చేసి స్వామి వారి ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలయ వేద పండితులు లింగాల ప్రసాద్ శర్మ, జిసిసి మేనేజర్ జయరాజు, మానవహక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, గిరిజన సంఘం నాయకులు పూనెం ప్రదీప్ కుమార్, తెల్లం నరేష్, పూనెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా సామాగ్రిని అందజేసిన డిప్యూటీ సీఎం

కొత్తగూడెం, జూలై 27 – ప్రభాతవార్త:
ఐడీవోసీ ఉమ్మడి జిల్లా ప్రభుత్వ పథకాలపై జరిగిన సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొని అందజేశారు. డీఎంఎఫ్‌టీ నిధులతో కొనుగోలు చేసిన క్రీడా పరికరాలను ఐడీవోసీలో ఆదివారం క్రీడాకారులకు, కోచ్‌లకు, స్పోర్ట్స్ అసోసియేషన్, పీడీలకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడల శాఖా మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, మాలోత్ రాందాస్ నాయక్‌లు పాల్గొన్నారు.



# భద్రాద్రిలో సినిమా దర్శకుడు బోయపాటి శ్రీను సందడి

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలంలో ఆదివారం ప్రముఖ సినిమా దర్శకుడు బోయపాటి శ్రీనివాస్ సందడి చేశారు. ముందుగా భద్రాచలం దేవస్థానానికి విచ్చేసిన ఆయ నకు అభిమానులు ఘన స్వాగతం పలికారు. దేవస్థానంలో బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం పట్టణంలోని శ్రీసాయినాధున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి శ్రీసాయినాధుని చిత్రపటాన్ని బహూకరించారు.

